నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
8 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





7 లో...

## నేడు బాపట్లకు సీఎం జగన్ రాక

**తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు పరామర్శ**



నేతలతో సమావేశమైన ఏలూరి, నరేంద్రవర్మ

7 లో...

## నేడు, రేపు బాపట్ల జిల్లాలో చంద్రబాబు పర్యటన

**8న బాపట్ల, 9న పర్చూరులో పంటల పరిశీలన**

**తుపాను వల్ల నష్టపోయిన రైతులకు పరామర్శ**

**బాపట్ల పార్లమెంట్ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యే ఏలూరి, నరేంద్రవర్మ**









# ఎరిక్షన్‌ను కలిసికట్టుగా గెలిపించాలి

- మీ అందరికీ మేము అండగా ఉంటాం
- అట్టహాసంగా వై.పాలెం టిడిపి కార్యాలయం ప్రారంభం
- ప్రారంభోత్సవానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు హాజరు
- మీ అందరికి సేవకుడిగా పనిచేస్తా: ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక యర్రగొండ పాలెంలో ఉదయం 11 గంటలకు యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంను ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలందరూ కలసి పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ అధ్యక్షతన ప్రారంభించారు. అనంతరం యర్రగొండపాలెం ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు జన్మదినాన్ని పార్టీ కార్యాలయంలో జిల్లా నేతలందరూ కలిసి కేక్ కట్ చేశారు. వైసిపి పాలనలో జరుగుతున్న అరాచకాలను ఎండగట్టారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబుని అందరూ కలసికట్టుగా భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలనపై పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, అశోక్‌రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బి.ఎన్.విజయ్ కుమార్, ఇంటూరి నాగేశ్వర రావు, జాలకంటి బ్రహ్మారెడ్డి, నారపుశెట్టి పాపారావు, మన్నె రవీంద్ర తదితరులు ధ్వజమెత్తారు. గురువారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం అట్టహాసంగా నిర్వహించగా, 5 మండలాల నుండి టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావడంతో వై. పాలెం పసుపుమయమైంది. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం టీడీపీ

మిగతా 3లో

# గెలవాలంటే.. అభ్యర్థులు మారాల్సిందే

**హాట్ టాపిక్‌గా మారిన చిట్‌చాట్**

**2019 తరహాలో వైకాపా గెలవాలంటే సగం మంది మార్పు తథ్యం**

**ఓ వివాహ వేడుకలో వైకాపా ముఖ్యనాయకుడి వ్యాఖ్యలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశంలో పార్టీ గెలవాలంటే అభ్యర్థులు మారాల్సిందే.. ఈ మాటలు అన్నది సాక్షాత్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ముఖ్యనాయకుడు. ఒంగోలులో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధి చేసిన వ్యాఖ్యలు హాట్‌టాపిక్‌గా మారాయి. ఉమ్మడి ప్రకాశం



జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2019 మాదిరిగా అభ్యర్థులు గెలవాలంటే అభ్యర్థులు మార్పు తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. 2024లో జరిగే ఎన్నికల్లో గత ఎన్నికలంత ప్రభావం ఉంటతో లేదో చెప్పలేమని కావున సగం మందిని మార్చితే కానీ ఉమ్మడి ప్రకాశంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ గత తీరులో గెలుపు ఉండే అవకాశాలు ఉంటాయని చిట్‌చాట్‌గా మాట్లాడారు.





12 లో...

## ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులదే కీలకపాత్ర

**ప్రత్యేక శిక్షణలో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్**

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం 21వ వార్డుకు చెందిన సయ్యద్ రజియా ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న విషయాన్ని స్థానిక వైయస్సార పార్టీ కౌన్సిలర్ షేక్ కరీముల్లా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే తమ సిబ్బందితో చెప్పి సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేయించగా 70 వేల రూపాయలు మంజూరయ్యాయి ఆ చెక్కును పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, వైఎస్ఆర్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు అల్లం శెట్టి శ్రీనివాసరావు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు పటాన్ భాష, షేక్ అహ్మద్ బాషా,లు బాధితురాలికి చెక్కును అందజేశారు.

## కాలువ పూడికతీత పనులు ద్వారా వర్షపునీరు బయటకు



రేపల్లె మేజర్ న్యూస్:తుఫాను ప్రభావంతో నీట మునిగిన వరి పొలాలలోని నీటిని బయటికి పంపేదుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మురుగు కాలువలో పేరుకుపోయిన తూటి కాడను తొలగించామని మోర్లవారిపాలెం సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ అన్నారు. గురువారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి పంట పొలాలు నీట మునిగాయి ఆ నీటిని బయటకు తీసేందుకు గ్రామస్తుల ద్వారా మురుగు కాలువలో తూటి కాడను తొలగించి వరి పొలాల్లో ని నీటిని బయటికి పంపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి రైతుకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ సహకారంతో నష్టపరిహారం అందిస్తామని సంక్షేమ పథకాలు అమలకు ఏ విధంగా పార్టీలకతీతంగా అందిస్తున్నామో నష్టపరిహారం కూడా పార్టీలకు అతీతంగా అందిస్తామని ఇందులో ఎవరు సందేహ పడాల్సిన అవసరం లేదని సర్పంచ్ తెలిపారు.

## గ్రేస్ ఫౌండేషన్ పేదలకు అండ

### -మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సమాజం లోని పేద కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్నదే గ్రేస్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని సంస్థ చైర్మన్ ఖైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఐలవరం గ్రామంలో తుఫాను కారణంగా పూరిల్లు కూలిపోయి మృతి చెందిన కర్రా అన్నపూర్ణమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గ్రామస్తుల ద్వారా అన్నపూర్ణమ్మ మృతిని తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు, మృతురాలి కుటుంబ పరిస్థితిని గమనించి మృతదేహం మట్టి ఖర్చులు నిమిత్తం రూ5 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని షాలెం రాజు అందజేశారు. పేద కుటుంబాలకు తమ సంస్థ ఏప్పుడు ఆసరాగా ఉం టుందన్నారు. ఆయనతోపాటు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు బందెల సురేష్, నల్లూరు రవి,పచ్చి గళ్ళ అనిల్,వెలిచర్ల సురేష్, నల్లూరి సురేష్, సుధీర్,జగ్గారావు తదితరులున్నారు.

# నాగులవరంలో వికాసిత భారత సంకల్ప యాత్ర

కంభం, మేజర్‌న్యూస్: అర్ధవీడు మండలం నాగులవరం గ్రామ సచివాలయం నందు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వికాసిత భారత సంకల్ప యాత్రను అర్ధవీడు మండల అభివృద్ధి అధికారి ఎస్‌డి.మస్తాన్ వలీ, నాగులవరం గ్రామ సర్పంచ్ దండుగ సావిత్రి పంచాయతీ సెక్రటరీ అనూహ్యలు యాత్రను ప్రారంభించి గ్రామ వీధుల్లో యాత్ర కొనసాగించి గ్రామ సచివాలయం నందు వికాసిత భారత సంకల్ప యాత్ర సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షు లుగా మండల అభివృద్ధి అధికారి, ఎస్‌డి. మస్తాన్ వలి అధ్యక్షతన సభ ప్రారంభమైనది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగినది అందులో భాగంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం, క్రింద దారిద్రరేఖకు దిగువన ఉన్న మహిళలకు ఉచిత ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం, పీఎం ముద్ర యోజన పథకం గురించి వివరించారు. పీఎం ఆవాస్ యోజన పథకం, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు పిఎంఏవై పథకం ద్వారా ఇండ్లు నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దండక సావిత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని కార్యక్రమాలను అధికారులు ప్రజలకు వివరించవలెనని అవన్నీ తెలుసుకొని ప్రజలు లబ్ధి పొందవలెనని తెలియజేశారు. అనంతరం యాచవరం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఆర్‌ఎం.ఆకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఆరోగ్య పథకాలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగులవరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు, అంగన్వాడి చిన్నపిల్లల ఆటపాటలు ప్రజలను అలరించినవి. కార్యక్రమంలో అర్ధవీడు మండలమునకు సంబంధించిన అధికారులు, ఏపిఎం రామయోగయ్య, ఈఓఆర్‌డి



ఆంజనేయులు, బిపిఆర్‌సి సురేష్ బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగులవరం హెడ్మాస్టర్ వివి నాగరాజు, పంచాయతీ సెక్రెటరీ అనూహ్య, మహిళా పోలీస్, ఎస్‌వి.విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.విజయలక్ష్మి, ఏఎన్‌ఎం. ఝాన్సీ రాణి, గ్రామ పెద్దలు దండుగ వెంకటేశ్వర్ రెడ్డి, ముక్క మల్ల విప్లవ రెడ్డి, గుడిసె గోపాల్ రెడ్డి, బొబ్బ అంబిరెడ్డి, మరియు సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాను కారణంగా డెల్టా ప్రాంతంలో 90 శాతం మంది రైతులు పంట నష్టపోయారని తెలిపారు.వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ రంగ నిపుణులు ప్రొఫెసర్ విశ్వనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఏడాది ఖరీఫ్ సాగులో పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ తుఫాన్ రూపంలో రైతులకు కౌలు రైతులకు తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు.గత నాలుగేళ్లుగా రైతులు పంట చేతికొచ్చే సమయానికి ఎంతో కొంత నష్టపోతున్నారని ఏడాదిమిచంగ్ తుఫాన్ తో రైతులకు తీవ్ర నష్టం వాటిలిం దన్నారు.కౌలు రైతులు వడ్డీలకు తెచ్చి పెట్టుబ డులు పెట్టారని తుఫాన్ వల్ల జరిగిన నష్టంతో తీవ్ర ఆవేదనకు గురవు తున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తో పాటు,ధాన్యం కొనుగోలు చేసి బస్తాకు రూ 200 లు బోనస్ కూడా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్షం తగ్గి మూడు రోజులవుతున్న పొలాల్లో నీరు బయటికి పంప లేని నిస్సహాయ స్థితిలో ఉన్నా రన్నారు. మురుగు పారుదల కావట్లేదు అన్నారు. డ్రైనేజ్ కాలువల మరమ్మ తులు చేపట్టి పంట పొలాల్లో ఉన్న మురుగు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణ సహాయం అందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కేంద్ర ప్రభు త్వం కూడా తడిసిన ధాన్యాన్ని సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ విశ్వనాథ్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఆపదలో ఉన్న రైతులు ఆదుకుంటూ, రబీకి విత్తనాలు కూడా అందించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న ఎంపీపీ వనజ



కర్లపాలెం ,మేజర్ న్యూస్.కర్లపాలెం బిసి హాస్టల్ లో ఘనంగా ఎంపీపీ యారం వనజ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు బిర్యానీ ,చికెన్ ఆహారం అందించారు. విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ హరిప్రసాద్ ,నారాయణ ,నసీమా తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్ల అందజేత



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయము నందు గురువారం నాడు ఆడుదాం ఆంధ్ర కిట్ల అందజేత కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం వలన యువకులలోని నిగూఢంగా దాగి ఉన్న ఆటలను వెలికి తీసేందుకు రకరకాల ఆటలను ప్రవేశపెట్టి వారికి ఆట సామాగ్రిని సైతం అందించి వారిలో పోటీతత్వం నెలకొని ఆటలు ఆడే వారిని వెలికి తీసేదానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మ పద్మజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, సర్పంచ్ పిక్కిలి కోటిలింగం, కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: మోపిదేవి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గూడవల్లి, కనగాల, పొన్నపల్లి, రాంభట్ల వారి పాలెం, తుమ్మలపాలెం గ్రామాలలోని పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు. దెబ్బతిన్న పంటలను ప్రభుత్వ అధికారులు త్వరగా ఒక అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం ప్రసాద్, జడ్పిటిసి మర్రివాడ



వెంకట పావని, మండల పార్టీ కన్వీనర్ ఏడుకొండల రెడ్డి, చీరాల శివరామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నా రు.

# మిచౌంగ్ తుపాను నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాను వలన పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని భారతీయ జనతా కిసాన్ మార్చ్ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. గురువారం మండలంలోని గూడవల్లి గ్రామంలో తుపాను వలన నష్ట పోయిన పంటపొలాలను పరిశీలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా గతమూడు రోజులు కురిసిన వర్షాలు వలన రైతులకు, కౌలు రైతులకు,తీవ్రమైన నష్టం జరిగిందని ఆయన తెలిపారు, రైతులు పండించిన పంటలు చేతుకి వచ్చే సమయంలో తుపాను వలన వచ్చిన వర్షాలు వలన రైతులకు అన్యాయం జరిగిందని ఆయన తెలిపారు. తీవ్ర నష్టాన్ని యుద్ధ ప్రతిపదికన ప్రభుత్వ అధికారులు అంచనా కట్టి 20,000



వేలు చొప్పున నష్టపరిహారం రైతులకు ఇవ్వాలి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాండురంగారావు, గుమ్మడి సాంబశివరావు, రాంపల్లి జగన్నాథ శాస్త్రి, ఇంకొల్లు మాణిక్యాలరావు, నాదెండ్ల మోహన్ మల్లికార్జున రాజు, యు.వి శివరావు, ఆలపాటి బసవ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలి

బాపట్ల,,మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ ని పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీన బాపట్ల జిల్లా కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ సెల్ కమిటీ మరియు 6వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. పి. బాలాజీ అన్నారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో గురువారం జరిగిన సమావేశంలో బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ సెల్ కమిటీ మరియు 6వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. పి.



బాలాజీ క్రిమినల్ కేసులపై ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులతో మాట్లాడుతూ జాతీయ లోక్అదాలత్ లో క్రిమినల్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ మొత్తంలో పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. రుక్మిణీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ న్యాయవాదులు నందనవనం ప్రసాదరావు, కంచర్ల అవినాష్, ఎస్. రవీంద్ర బాబు, సి. హెచ్. ప్రేమ్ చంద్, సి. హెచ్.ఆంజనేయులు, కుర్రా రవి, తటవర్తి రామకృష్ణ, సి. హెచ్. రాజు, కొసనా వీరశేఖరరావు, వుసా క్రిష్ణ, మాధురి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా 'బెల్ట్' దందా?

## పల్లెల్లో ఎనీటైం మద్యం
## విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
## జోరుగా బెల్ట్ షాపుల నిర్వహణ
## వైన్ షాపుల నుంచి మద్యం సరఫరా
## అక్రమాలకు అడ్డాగా మద్యం దుకాణాలు
## కన్నెత్తి చూడని అధికారులు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో బెల్ట్‌షాపుల దందా బహిరంగంగా యథేచ్ఛగా సాగుతుంది. ప్రాథమిక వైద్యానికి దూరంగా ఉన్న పల్లెలు ఉన్నాయేమో కానీ మద్యం దొరకని ఊరు లేదు. మద్యం దుకాణాలు అక్రమాలకు అడ్డాగా మారాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచ్చలవిడిగా వివిధ రకాల బ్రాండ్ల మద్యాన్ని బెల్ట్ షాపులకు దారి మళ్లిస్తున్నారు. కొందరు నాయకుల కనుసన్నల్లో అక్రమ వ్యాపారం కొనసాగుతుందన్న విమర్శలు న్నాయి. మద్యం దుకాణాల నుంచి బెల్టుషాపులకు వెళ్లే ప్రతి క్వార్టర్ బాటిల్ మీద రూ. 10 అదనంగా తీసుకొని పంపుతున్నట్లు సమాచారం. పల్లెల్లో కట్టడి చేశామని ప్రచారం చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో ఏ పల్లెలో చూసినా బెల్టు షాపులు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. ఎనీ టైం గ్రామాల్లో బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న సంగతి అధికారులకు తెలిసినప్పటికీ ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. బెల్ట్ దుకాణాల్లో క్వార్టర్ బాటిల్ మీద రూ. 50 అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. డాబాలు కూడా బెల్ట్ షాపులుగా మారాయన్న విమర్శలున్నాయి. బహిరంగంగానే డాబాల్లో మద్యాన్ని విక్రయిస్తున్నా కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని గ్రామాల్లో బెల్టు దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సకాలంలో 108 రాక చికిత్స ఆలస్యం

## లారీ ఢీకొనడంతో ఇకరు మృతి, మరొకరికి గాయాలు
## క్షతగాత్రులకు సాయమందిచడంలో ఎమ్మెల్యే గొట్టిపాటి ఔదార్యం





అద్దంకి, మేజర్‌న్యూస్: ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర ంగా గాయపడ్డారు. అద్దంకి పట్టణ పరిధిలోని కలవకూరు రోడ్డు కూడలి వద్ద గురువారం ఉదయం జరిగింది. పట్టణంలోని కట్టకిందపాలెంకు చెందిన రోశయ్య, కాకానిపాలెంకు చెందిన నర్సింహ, ఇద్దరూ ద్విచక్రవాహనంపై వెలుతుండగా కలవకూరు రోడ్డు కూడలి వద్ద నామ్ రహదారిపై వెనుకగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించారు. అదే సమయంలో అద్దంకిలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సంతమాగులూరు వెలుతూ ప్రమాదాన్ని గమనించి కారును ఆపి వెళ్లి పరిశీలించారు. సుమారు 30 నిమిషాలు గడిచినా అంబులెన్స్ రాని విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తన అనుచరులతో ప్రైవేట్ వాహనాన్ని పిలిపించి క్షతగాత్రులలో గాయాలపాలైన నరసింహను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇంతలో అక్కడకు చేరుకున్న పోలీసు సంచార వాహనంలో మరో క్షతగాత్రుడు రోశయ్యను ఆసుపత్రికి తరలించారు. నరసింహను పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. క్షతగాత్రుడు రోశయ్యకు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించారు. ప్రభుత్వ వైద్యశాల వైద్యులకు ఎమ్మెల్యే ఫోన్ చేసి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక 108 వాహనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ కీలక సమయంలో ఆ వాహనం అందుబాటులో లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# తొమ్మిదేళ్ళ మోడీ పాలన అద్భుతం

## సర్వేరెడ్డిపాలెం సభలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తొమ్మిదేళ్ళ మోడీ పాలన అద్భుతమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. వికజిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంలో ఒంగోలు రూరల్ సర్వేరెడ్డి పాలెంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. మోడీ తొమ్మిదేళ్ల పాలన అద్భుతం అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్ర పథకాలతో పెద్ద పీట వేశారన్నారు. దాదాపు దేశవ్యాప్తంగా 17 సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని కొనియాడారు. ఫెడరల్ సిస్టమ్‌లో కేంద్రం పంపిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మోడీ ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా లబ్ధిదారులు ఆ న ం ద ం గ ా ఉన్నారన్నారు. ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్, ఆయుస్మాన్ భారత్ కార్డ్ ద్వారా 5 లక్షలు, ఉచిత బియ్యం, పిఎం. కిసాన్ ద్వారా సంవత్సరానికి రూ 6000లు రైతులకు ఈ విధంగా ఇంకా అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, వికజిత భారత్ సంకల్ప యాత్ర కో. కన్వీనర్ పువ్వాడ దామోదర, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, ఓబిసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కటారి సుధాకర్ యాదవ్, మూడవ మండల ప్రధాన కార్యదర్శి మిరియం శ్రీనివాసరావు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# జీజీహెచ్‌లో ఐసిడి కోడ్స్‌పై వర్క్‌షాప్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైద్య రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఐసిడి కోడ్స్ కీలకం కానున్నాయని, ఐసిడీ కోడ్స్‌పై అన్ని విభాగాల, అన్ని స్థాయిలో ఉన్న వైద్యులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని హెల్త్ బురో ఆఫ్ ఇంటెలిజెన్స్ రిసోర్స్ పర్సన్ డా. వహీద్ అన్నారు. ఐసిడిపై జిజిహెచ్‌లో అవగాహన కల్పించేందుకు హెల్త్ ఇంటెలిజెన్స్ బ్యూరో బెంగళూరు వారి ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ఆర్ఎంవో డా బి. తిరుమలరావు అధ్యక్షత వహించగా, జిజిహెచ్ సూపరిండెంట్ డా. భగవాన్ నాయక్ లాంఛనంగా వర్క్ షాప్‌ను ప్రారంభించారు. వర్క్ షాప్‌కు 100 మందికి పైగా పాల్గొన్నారు. ప్రతి సందర్భంలో వైద్య పరిభాష పరంగా ఐసిడి కోడ్స్ కీలకం అని, అంతర్జాతీయంగా అందరూ ఉపయోగించే లా చూడాల్సిన బాధ్యత వుందని, భాష, లేదా ఇతర ప్రాంతాల్లో వాడే వివిధ రకాల టెర్మినాలజీ సమస్య కు ఐసీడీ కోడ్స్ పరిష్కారం అని అన్నారు. డా నందీశ్వర, డెప్యూటీ డైరెక్టర్ సిబిహెచ్ఐ, అంతర్జాతీయ హెచ్‌వోడి డా. ప్రభాకరరావు, డా. బాలాజీ నాయక్ డా శ్రీదేవి, ఏఆర్ఎంవో డా. అనిల్, డా. శ్రీనివాసరావు తదితులున్నారు.





# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరులో గురువారం బోడపాటి చంద్రమౌళి, రమాదేవి దంపతులు హరిహర సుత అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి విగ్రహానికి కుమారులు కొడలు సుధీర్ కావ్య, దిలీప్ సౌజన్య అభిషేకం నిర్వహించారు. అనంతరం మండల దీక్షపులిన స్వాములు భజన లో పాల్గొన్నారు, అనంతరం స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

# ఎరిక్షన్‌ను కలిసికట్టుగా గెలిపించాలి

**మొదటి పేజీ తరువాయి** వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అధ్యక్షతన పార్టీ నూతన కార్యాలయంలో జరిగిన సభలో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వెలుగొండ ప్రాజెక్టును టీడీపీ అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామన్నారు. మార్కాపురాన్ని జిల్లాగా చేసేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. వై.పాలెంలో ఎరిక్షన్‌బాబు శాసనసభ్యునిగా గెలవడం తథ్యమని అన్నారు. అశేష సంఖ్యలో అభిమానులను సంపాదించిన ఎరిక్షన్ బాబు సమర్థుడని చెప్పారు. 2024 ఎన్నికల్లో ఎరిక్షన్‌బాబు పోటీ చేసే ఈ నియోజకవర్గం నుంచే మంత్రి పోటీ చేస్తారా అన్నారు. పార్టీ పరిశీలకులు గొనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ మంత్రులు, నాయకులు దోచుకోవడం.. దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదన్నారు. దోపిడీ పాలకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ ఒంగోలు పార్లమెంటరీ అధ్యక్షుడు నూకసాని మాట్లాడుతూ వైకాపా అవినీతి పార్టీ అని విమర్శించారు. గిద్దలూరు మాజీ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా వైసీపీని తరిమికొట్టి, టీడీపీకి పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల టీడీపీ ఇంచార్జిలు, నియోజకవర్గంలోని 5 మండలాల కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, ఐటీడీపీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


**నోటీసు ప్రకటన**

మహారాజశ్రీ రేపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.546/23 in. O.S 110/20.

Betveen:
గోగినేని నాగమారుతి - పిటిషనర్/వాది
మరియు
గోగినేని వీర వెంకట మహేష్ అంజయ్యబాబు. వగైరాలు - రెస్పాండెంట్స్.
TO
R3 గోగినేని సురేఖ యామిని D/o లేటు వీరవెంకట మహేష్ అంజయ్యబాబు.
R4 గోగినేని పూజిత D/o లేటు వీర వెంకట మహేష్ అంజయ్య బాబు.

R3 And R4 are R/O గూడవల్లి (గ్రామము) చెరుకుపల్లి మండలం, రేపల్లె J.C.J.Cపై నెంబరు పిటిషనులు ఆర్డర్ 22 R4 and ఆర్డర్ 6 R 17 sec151 of cpc క్రింద మీకు శ్రీ కోర్టు వారి ద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు పేపర్ ప్రకటన ద్వారా పై నెంబర్ పిటిషన్ వివరములు తెలియజేయు నిమిత్తం ది.28/12/2023కు వాయిదా వేసి ఉన్నారు. అందుపై మీకు అభ్యంతరములు ఉన్నచో మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై వాయిదాకు ఉదయం గం.10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట హాజరుబడి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు ప్రకటన ద్వారా మీకు తెలియజేయుటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది: 28/12/2023
దాసరి లక్ష్మీపతి,
పిటీషనరు/వాది తరపు అడ్వకేటు,
రేపల్లె. సెల్ నెంబర్ 9849346574.

## ఎరిక్షన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదిన సందర్భంగా గురువారం జనసేన పార్టీ నాయకులు టీడీపీ కార్యాలయానికి వెళ్లి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఎరిక్షన్ బాబుకు ఆ భగవంతుడు ఆయుష్షును, ఆరోగ్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. జనసేన, టీడీపీ కలయికతో రాష్ట్రంలో అధికారం సాధించడమే ధ్యేయంగా కలిసికట్టుగా పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా జనసేన జాయింట్ సెక్రటరీ వెంకట సుబ్బారావు, వై.పాలెం, పుల్లలచెరువు మండలాల కన్వీనర్లు ఆకుల రమేష్, కొటారి అచ్చయ్య, నియోజ కవర్గం లోని పలువురు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు ఉచిత బియ్యం, నిత్యావసరాలు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాను కారణంగా మండల పరిధిలోని అద్దంకివారిపాలెంలోని 5 షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు గురువారం ఒక్కొక్క కుటుంబానికి బియ్యం 25 కిలోలు, నిత్యావసరాలైన పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, కూరగాయలు ఒక్కొక్క కిలో వంతున మండల తహశీ ల్దారు ఎం. ప్రమీల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అద్దంకివారిపాలెం ఎంపీటీసీ సభ్యుడు లుక్కా బాపనయ్య, విఆర్‌ఓ పోతురాజు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కాగా, మండల పరిధిలోని ధూళిపూడి నార్త్ పంచాయితీలో పూట గడవని నిరుపేదలకు ఉచితంగా బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కురగంటి హేమా మృతం-ఆనంద్, మండల తహశీల్దారు ఎం. ప్రమీల, విఆర్‌ఓ, చౌక ధరల దుకాణం డీలరు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలు సందర్శన



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గత రెండు రోజులుగా కురిసిన తుఫాను భారీ వర్షానికి త్రిపురాంతకం మండలంలో రైతులు విద్యుత్ బోరుబావుల కింద సాగు చేసుకున్న మిరప వరి మొక్కజొన్న మినుము పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకుడు ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు త్రిపురాం తకం మండల పార్టీ టిడిపి అధ్యక్షులు మేకల వల్లరాజు యాదవ్, దేవినేని చలమయ్య, కంటికి ఏడుకొండలు ఆధ్వర్యంలో గొల్లపల్లిలో నేల పాలైన వరి పంటను ఆ గ్రామ రైతులను కలిసి పంటకు పెట్టుబడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని గూడూరు ఎరిక్షన్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్లపల్లి రైతులు తిరుపతయ్య మరికొందరిని నష్టపోయిన మిరప వరి రైతులను కలిశారు. ఆరుగాలం కష్టపడి పదిమం దికి తిండి గింజలు పండించి తాను బ్రతికి అందరికీ అన్నం పెట్టే రైతన్న ఇలాంటి తుఫాను వర్షపు విపత్తులో నష్టపోతే ప్రభుత్వం రైతును ఆదుకుంటున్నామని గాలి కబుర్లు చెప్పే కంటే రైతుల కోసం వ్యవసాయ శాఖ అధికారులచే నష్టపోయిన రైతులు వివరాలు సేకరించి వారికి నష్టపరిహారం వందేలాగా తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ఎరిక్షన్ బాబు, త్రిపురాం తకం టిడిపి మండల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల రూపాయలు పెట్టుబడి పంట చేతికొచ్చే దశలో అటు వరి ఇటు మిరప పంట తీవ్రంగా నష్టపోయారని వరి పైరు నేలమట్టం అయింది మిరప చెట్లు పూర్తిగా పడిపోయాయి మి నుము పూత పిందేదశలో రాలిపోయింది మొక్కజొన్న కూడా నేల వాలిపోయింది దీంతో వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు నట్టేట మునిగి పోయా రు. రైతు ప్రభుత్వం అని చెప్పే ఈ ప్రభుత్వం రైతులను వెంటనే ఆదు కోవాలని ఎరిక్షన్ బాబు కోరారు. రైతుల కు న్యాయం చేయలేని ప్రభుత్వం ఎన్నటికీ అధికారంలో కొనసాగలేదని ఈ విషయం నేటి పాలకులు గుర్తుంచుకో వాలని ఆయన విమర్శించారు. అధికా రం కోసం అడ్డదారులు తొక్కి సంపాదన స్వార్థ చింతనకు అలవాటు పడి రైతును రైతు కూలీలను విస్మరిస్తే ప్రజలు తమ గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈయన వెంట అల్లూరు రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహబు, రైతులు ఉన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో గురువారం ప్రకాశం జిల్లా శ్రీశ్రీ కళావేదిక ఉపాధ్యక్షులు గొట్టిముక్కల నాసరయ్య ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్‌ను ముఖ్య అతిథిగా వచ్చిన ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్ మరియు త్రిపురాంతకం మండల తహసీల్దార్ కిరణ్ ఆవిష్కరించారు. ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ పూర్వ సభ్యులు, ప్రభుత్వ గుఱ్ఱం జాషువా అవార్డు గ్రహీత, డా.బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కాన్వెన్షన్ హాల్‌లో 30 గంటలపాటు నాన్ స్టాప్‌గా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న కవులు కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగా సాహితీవేత్త గొట్టిముక్కల నాసరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హరి, విఆర్‌ఓలు గురువారెడ్డి, శివరామలింగయ్య, సంఘం తండా సర్పంచ్ సక్రు నాయక్, ఎండూరివారి పాలెం సర్పంచ్ కె.వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: తుఫాను వలన నష్ట పోయిన వరి, మిర్చి, మినుము, కంది మొదలైన పంటలు బాగా వర్షానికి తడిసి 60 శాతం పనికిరాకుండా పోవడం జరిగిందని ప్రభుత్వం తక్షణమే స్పం దించి రైతులను అదు కోవాలని బి.జె.పి నాయకులు ఉన్నం శ్రీనివాసులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో ఈ-క్రాప్ చేసుకున్న ప్రతి రైతుకి పసల్ బీమా వర్తించేటట్టు అమ లు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రబి సీజన్‌కి సబ్సిడీ విత్తనాలు సబ్సిడీ ఎరువులు ఇచ్చి రైతుల్ని ఆదుకోవాల్సిం దిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షు లు డిమాండ్ చేస్తున్నట్లు ఉన్నం శ్రీనివా సులు కోరారు.

## శిథిలావస్థలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం భవనం పరిశీలన



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో బ్రిటిష్ కాలంలో నిర్మించిన శిథిలావస్థలో ఉన్న కనిగిరి పాత తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం కనిగిరి ఆర్డీవో పి జాన్ ఇర్విన్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. పాత తహసీల్దార్ కార్యాలయం పైకప్పుకు మరమ్మత్తులు చేస్తే ఇతర ప్రభుత్వ అవసరాలకు కూడా వాడుకోవచ్చని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆర్డిఓ జాన్ ఇర్విన్ దృష్టికి తీసుకెళ్లారు. పాత తహసీల్దార్ కార్యాలయన్ని ఉన్నత అధికారులతో మాట్లాడి పునర్నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో జాన్ ఇర్విన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ రమణారెడ్డి, ఆర్ఐ రమేష్, మున్సిపల్ శానిటరీ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని జీసస్ హీలింగ్ టెంపుల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సింగా ఏసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా దోర్నాల మండల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి యేసుక్రీస్తు జననం అందరూ సంతోషించాల్సిన విషయం పాపులను రక్షించడా నికి యేసు క్రీస్తు భూమ్మీదికి వచ్చాడు ఆమె తెలియజేసి ఇది ఒక నెల అంతా క్రైస్తవులు మాత్రమే కాక అందరూ జరుపుకునే పండుగని ఆమె తెలియజేశారు. విశిష్ట అతిధిగా ఆహ్వానించబడిన దైవజనులు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ గుర్రం శేఖర్ పాల్గొని ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు అలానే జీసస్ హీలింగ్ టెంపుల్ ట్రెజరర్ హెప్సిబారాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పుట్టిన రోజులు ఇంకా అనేకం జరుపుకోవాలని ఆయన ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి దోర్నాల మం డల పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సింగరాజేష్ పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసయ్య నమ్ము కున్న వారికే పరలోక రాజ్యమని తెలియజేశారు. ఈ కార్యక్ర మానికి సింగా నాగరాజ్, సన్నిధి కరుణాకర్, దోర్నాల మం డల పాస్టర్, అనేక క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు మానసిక ధృఢత్వానికి దోహదపడతాయి



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం-2023 పురస్కరించుకుని కళాశాలలో సెమినార్లు, డ్రామాలు, రిలేలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గురువారం కళాశాల సెమినార్ హాలులో బహుమతుల పంపిణీ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ చిరుధాన్యాలు శారీరక, మానసిక ధృఢత్వానికి, ఎదుగుదలకు దోహదపడతాయని, వీటిని తీసికొంటే ఎన్నో అనారోగ్య సమస్యలను నివారించుకోవచ్చన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ప్రసన్నబాబు, కార్యాలయ మేనేజరు అమరేష్‌రెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ వి. సాంబమూర్తి, అధ్యాపకులు శ్రీదేవి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## వరద బాధితులకు పరిహారం అందజేత

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండల పరిధిలోగల పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న వరద బాధితులకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2500 రూపాయలు నిత్యవసర సరుకులను బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిని శివ పార్వతి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి పునరావాస కేంద్రంలో తలదాచుకుని తిరిగి వారి గృహాలకు వెళుతున్న ప్రతి ఒక్కరికి పరిహారం అందజేశామని ఆమె తెలిపారు.

## రైతులకు పంట నష్ట పరిహారం అందచేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: తుఫాన్ వల్ల రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, పెట్టిన పెట్టుబడులు కూడా రావని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్లూరి కొండారెడ్డి కోరారు. దర్శి, దొనకొండ మండలలో దెబ్బతిన్న పంటలను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్ట పరిహారం అందచేయాలనీ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చెన్న కేశవులు, కోటి, అంజిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా బియ్యం నిత్యావసరాలు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫాను కారణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ తెగల కుటుంబీకులకు ఉచిత బియ్యం, నిత్యావసరాల పంపిణీ మండలంలో చేపట్టామని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని ఈదుపల్లి షెడ్యూల్డ్ తెగల కాలనీలో పంపిణీ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎం. ప్రమీల పాల్గొని మాట్లాడుతూ మండలంలో 249 కుటుంబాలున్నాయని, ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, పామాయిల్, కందిపప్పు, బంగాళదుం పలు, ఉల్లిపాయలు ఒక్కో కిలో వంతున పంపిణీ చేశామన్నారు. ఈదుపల్లిలోని 50 కుటుంబీకులకు ఉచితంగా బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఈదుపల్లి, మీసాలవారి పాలెం సర్పంచ్‌లు చింతల పవన్‌కుమార్, చింతల సుబ్బారావు, విఆర్‌ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఉచిత సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలో తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న పశుపోషకులకు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు ఉచితంగా సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిజాంపట్నంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న పశుపోషకులకు ప్రభుత్వం అండగా ఉంటూ సహాయ, సహకారం అందిస్తుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ జిల్లా జేడీ హనుమంతరావు మాట్లాడుతూ నిజాంపట్నం మండలానికి సంబంధించి నిజాంపట్నం, కూచినపూడి ప్రభుత్వ పశు వైద్యశాలల పరిధిలోని గ్రామాల పశుపోషకులకు మొత్తం 16 టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేరమ్మ, పశుసంవర్ధక శాఖ ఏడి నరేంద్ర,నిజాంపట్నం, కూచినపూడి పశువైద్యాధికారులు శివకుమారి, హేమ ప్రియ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పసుపోషకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

### -మాజీ మంత్రి ఆనందబాబు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాను కారణంగా పంట కోల్పోయి నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు శుక్రవారం అమర్తలూరు మండలం లో జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు.ఈ మేరకు భట్టిప్రోలు మండలంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ఆవరణలో భట్టిప్రోలు మండల నాయకులు, కార్యకర్తలతో చంద్రబాబు పర్యటన సన్నాహక సమావేశం లో పాల్గొని నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈసమావేశానికి మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు అధ్యక్ష వహించారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల పరిధిలోని తెలుగుదేశం మరియు జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుక్రవారం జరుగనున్న పార్టీ కార్యచరణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించడానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేమూరు నియోజకవర్గం అమర్తలూరు మండలం కూచిపూడి నుండి పెదపూడి,అమర్తలూరు,గోవాడ గ్రామాలలోని పంట పొలాలను పరిశీలిస్తారన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుఈ కార్యక్రమం లో పాల్గొనేందుకు కూచిపూడి లాకు సెంటరు వద్దకు వచ్చి, చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాల న్నారు. అనుకోని అవాంతరాల వలన ఇటీవల ప్రజాక్షేత్రంలోకి రాలేకపోయిన చంద్రబాబు నాయుడు సుదీర్ఘ కాలం అనంతరం ప్రజలలోకి వస్తూనే తొలుతగా వేమూరు నియోజకవర్గంలో పర్యటించడం శుభపరిణామ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా,పట్టణ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వర రావు,మాజీ మండల ఉపాధ్యక్షులు యడ్ల జయసీల రావు,యర్రంశెట్టి కరుణశ్రీనివాసరావు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు, సయ్యద్ సిరాజుద్దిన్,కంభం సుధీర్, ఇంతియాజ్, వలి,కళాధర్, మండల పరిధిలోని 15 గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధురాలను పరామర్శించిన మున్సిపాలిటీ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని జీప్ సెంటర్లో గత కొన్ని రోజులుగా గుర్తు తెలియని ఒక వృద్ధురాలు పడిపోయి ఉండడం గమనించిన స్థానిక జీపు డ్రైవర్లు గురువారం పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబుకు విషయం తెలియపరచగా రమేష్ బాబు వెంటనే మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌కు ఫోన్ చేసి సమాచారం అందించిన వెంటనే చైర్మన్ జీప్ సెంటర్లో ఉన్న వృద్ధురాలు దగ్గరకు వచ్చి ఆమెను పరామర్శించారు. ఆమె ఊరి పేరు ఆమె పేరు అడగగా ఊరి చెప్పడం లేదు ఆమె పేరు సుబ్బమ్మ అని చెబుతుంది. ఆమె తుఫాన్ కారణంగా బయటకు ఎక్కడికి వెళ్లలేక ఆహారం లేక వినాయక గుడి వద్ద సొమ్మసిల్లి పడిపోయి ఉండడం గమనించి ఆమెను పరిశీలించగా కాలుకు బలమైన గాయం తగిలి ఉండడం గమనించి టిఫిన్ ఏర్పాటు చేసి వెంటనే ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం నేతృత్యంలో ఆమెకు చికిత్స చేయించారు. ఈ సందర్బంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వృద్ధురాలి పిల్లలు ఈ విధంగా ఆమెను బయటకు పంపడం అమానుషమని అన్నారు. వృద్ధురాలుకు సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే ప్రభుత్వ హాస్పటల్‌కి వచ్చి తీసుకుని వెళ్లాలని చెప్పారు. ఎవరు రానియెడల వృద్ధురాలికి చికిత్స అనంతరం వృద్ధుల ఆశ్రమంలో చేర్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లి దండ్రులను ఎవరు కూడా వృద్ధాప్యంలో అనాథలుగా బయటకు పంపించకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జీడీకే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక జీపు డ్రైవర్లు పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డోమ్స్ ద్వారా కిమ్మి సంహారక మందులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో కిమ్మి సంహారక మందులు డోమ్స్ ద్వారా మందులు చల్లవచ్చని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఇది కూడా సెంట్రల్ గవర్నమెంట్ స్కీం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి వ్యవసాయ కార్యాలయంలో వివరాలు అడిగి తెలుసుకుని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రామకృష్ణ, సర్పంచ్ సోమ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## దర్శిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



దర్శి, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తొలి ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా దర్శిలోని గడియార స్తంభం సెంటర్లో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకుని దరిశి పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి, పుష్పాభిషేకం చేసి పెద్ద ఎత్తున బానిసంచా కాల్చి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా బిఆర్ఎస్ దొరల పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సారాధ్యంలో పోరాటాలు నిర్వహించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అదేవిధంగా రానున్న రోజుల్లో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.విల్సన్, జల్ది వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీరామ్ రెడ్డి, అజయ్, షేక్ రసూల్, జకరయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉబుకుతున్న గంగ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులో గంగ ఉబుకుతుండటంతో ప్రజలు పెద్ద ఎత్తున్న చూడటానికి ఆసక్తి కనపరచారు. ముండ్లమూరులోని కె.జి.బి.వి పాఠశాల పక్కన గల పొలంలో నీరు దాని అంతట అదే పైకి వస్తుంది. ఆ గ్రామానికి చెందిన నన్నం పిచ్చయ్య తమ పొలంలో మట్టి ఎత్తిచాడు. ఇటీవల తుఫాన్ కారణంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యధికంగా ముండ్లమూరులో వర్ష పాతం నమోదు అయ్యింది. ఇటీవల కురిసిన వర్షాలుకు ఆ పొలంలో నీళ్లు నిలబడ్డాయి. అందులో నుండి రెండు రోజుల నుండి నీరు ఉబికి వస్తుంది. గ్రామంలోని ప్రజలు ఉబుకు తున్న నీరు చూడటా నికి ఆసక్తి కనపరుస్తున్నారు.

## మిరప పంటను పరిశీలించిన ఉధ్యాన శాఖ అధికారులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడ్లూరపాడు గ్రామంలో తుఫాను కారణంగా మిరప తోటలను ఉజ్వల శాఖాధికారి డి ప్రత్యూష గురువారం పరిశీలించారు. పంట పొలంలో రైతు సామి చేసిన మిరప పంటలో నేను నిల్వ ఉండడం గమనించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంతవరగా త్వరగా బయటికి పంపించాలన్నారు యూరియా వంటి పోషకాలను పంటపై పిచికారి చేయాలన్నారు. పొలంలో నీళ్లు నిలువ ఉండటం వల్ల ఎండు తెగుళ్లు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కాపరక్షి కోరాయిడ్ మూడు గ్రాములు లేదా మెటల్ లక్షలు మొక్కలు మొదల్లో పోయారన్నారు. రాత్రి ఉష్ణోగ్రత తగ్గటం వలన ఆకు మంచి తెగుళ్లు బూజు తెగుళ్లు ఆశించే అవకాశాలు ఉన్నాయని ఆకుపచ్చ తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగిందన్నారు. బ్యాక్టీరియా ఆకుమచ్చ కావు పోరా వంటి తెగులు ఆశించే అవకాశం ఉందని కాబట్టి ముందు జాగ్రత్త వరకు 10 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంగమాంబ, రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపితోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



అన్నారు. మున్సిపాలిటీలోని పాతూరులో మన ఊరు మన ఉగ్ర, భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు ష్యురిటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపాలిటీలో త్రాగునీరు, రహదారులు, మౌలిక వసతులు కల్పించి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబు మళ్ళీ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగున్నర ఏళ్ళ వైసీపి పాలనలో ప్రజల సొమ్మును రకరకాలుగా జగన్ దోచుకున్నారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి, దీపం పథకం, ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కుళాయి, ట్రిపుల్ ఐటి, వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ



అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వివిఆర్ మనోహరరావు, బుల్లా బాలబాబు, తిరుపాలు, గుడిపాటి ఖాదర్, సుధీర్, అలీస్, ముళే బ్రహ్మారెడ్డి, రిజ్వాన్, మిన్ను, జక్రయ్య, హరికృష్ణ, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి, దొరసాని తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షం పొగాకు

# రైతుల ఆశలకు పొగబెట్టాయి

## బర్లీ పొగాకు పందిళ్ళను పరిశీలించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అకాల వర్షం పొగాకు రైతుల ఆశలకు పొగబెట్టాయని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం కు చెందిన రైతు బర్లీ పొగాకు సాగు చేసి ఆ



పొగాకు పందిళ్లు వేసి ఎండబెట్టే క్రమంలో అకాల వర్షం కురిసి పంట మొత్తం తడవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ గురువారం పరిశీలించారు. రైతును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఖరీఫ్ లో నీటి వసతి లేకపోయినా ఆయిల్ ఇంజన్ల ద్వారా వ్యయ ప్రయాసలకు ఓర్చి పొగాకు పంట సాగు చేయడం జరిగిందని మొదటి కోత అయిపోయి పందిళ్ళకి కట్టి ఎండబెట్టే సమయంలో అకాల వర్షం దాటికి రంగు మారడం, ఆకుపై మచ్చలు ఏర్పడటం, ఆకులకు ముడత వచ్చి పూర్తిగా నష్టాన్ని నింపిందని రైతు ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విపత్తుల వేల ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణమని తుఫాను



హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగా ఎటువంటి నష్ట నివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. లక్షల రూపాయల అప్పులు చేసి పంటలపై పెట్టుబడులు పెట్టిన రైతన్న ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే అన్ని గ్రామాలలో పర్యటించి పంట గణన చేపట్టాలని, పొగాకు రైతుకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### తుఫాను ప్రభావం వల్ల అన్నదాతకు అపార నష్టం

# యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకోవాలి

## అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులు తీవ్ర నష్టపోయారని చేతికి అందివచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం జె.పంగులూరు మండలంలోని జనకవరం,కొండమూరు,చందలూరు గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న, పొగాకు, శనగపంట పొలాలను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారితో చరవాణిలో మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో మిర్చి, శనగ, మినుము, మొక్కజొన్న తదితర ఉద్యానవన, వాణిజ్య పంటలు తీవ్రంగా



దెబ్బతిన్నాయని, పంట నష్టగణన త్వరితగతిన చేపట్టాలని దెబ్బతిన్న ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించాలని, కౌలు రైతుల పేరు మీదే ఈ-క్రాప్ నమోదు చేసి వారికే నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని



ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించిన రైతుని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం నట్టేట ముంచిందని చేతికి అందిన పంటను కాపాడుకునేందుకు కనీసం సహాయం చేయాలన్న ఆలోచన చేయని ప్రభుత్వం ఉండి ఏం ప్రయోజనమని ఆగ్రహం వ్యక్తంచేశారు.

గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు రైతులకు ప్రత్యేక బడ్జెట్ పెట్టి ఆదుకోవడం శాసనసభలో ప్రత్యేకంగా తీర్మానాలు పెట్టి నష్టపోయిన రైతులకు ఏ విధంగా ఆదుకున్నారో ఆ విధంగా ఆదుకొని అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. పంట నష్టపరిహార గణన చేపట్టే అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు, రైతు పెద్ద మొత్తంలో దెబ్బతిని ఉన్నాడని ఎలాంటి వివక్షకు తావు లేకుండా దెబ్బతిన్న ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించాలని సూచించారు. నష్టపోయిన రైతులను గుర్తించడంలో ప్రభుత్వం మోసపూరిత చర్యలకు పాల్పడితే సహించబోనని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి , తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కరి వెంకట సుబ్బారావు, మేడ సుబ్బారావు, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబుతోనే సుభిక్ష పాలన

## - కరెంట్ ఆఫీస్ కాలనీలో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సుభిక్ష పాలన జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ



నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్యంలో గురువారం సాయంత్రం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీలో బాబు ఘారిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసి బాట్ నమోదు చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైకాపాలలో ప్రజలు విసిగి చెంది ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని ఎప్పుడు వచ్చిన వైసీపీని బంగాళాఖాతంలో కలిపి టిడిపిని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, సిద్ధవటం తిరుపతయ్య, గోళ్ళ వీరబాబు, కోన చెన్నయ్య పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మహిళలకు 'మహిళా శక్తి' ఆటోల పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: కిరాయి ప్రాతిపదికన ఆటోలు నడుపుకుంటున్న పొదుపు సంఘాల సభ్యులైన ఎస్సీ ఎస్టీ మహిళలకు ప్రభుత్వం మహిళా శక్తి పేరుతో ఆటోలను పంపిణీ చేయటానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 660 మందికి ఆటోలు అంద జేయాలని లక్ష్యంగా పెట్టుకోగా మొదటి విడతలో భాగంగా బాపట్ల జిల్లాలో 9 మందికి కలెక్టర్ పి .రంజిత్ బాషా గారు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి.అర్జున్ రావు గారు మాట్లాడుతూ ఆటో కొనుగోలుకు అయ్యే



ఖర్చులో కేవలం 10 శాతం లబ్ధిదారులు భరిస్తే మిగిలిన 90 శాతం మొత్తాన్ని ప్రభుత్వం సెర్ప్ ఉన్నతి ద్వారా అందిస్తుందని తెలిపారు. ఆటోలను లబ్ధిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి అందిస్తున్నట్లుగా తెలియజేసినారు.

## బూచేపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని జిల్లా



పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతు పేద పిల్లలకు భోజనం పెట్టే భాగ్యం మా కుటుంబానికి దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధే విదంగా మా ట్రస్టు ద్వారా విధ్యాభివృద్దికి కృషి చేస్తున్నామన్నారు. అంతే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన మేము సహాయం చేయడానికి మా ట్రస్టు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టరు.బి.జవహర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆలీబాబు, కౌన్సిలర్లు గంగిరెడ్డి ఇందిర సుందరరామిరెడ్డి, ఖాజా, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరిక్షన్ బాబుకు పుట్టినరోజు రిశుభాకాంక్షలు తెలిపిన టిడిపి కార్యకర్తలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు పుట్టినరోజు సందర్భంగా



యర్రగొండపాలెంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని ఆయనకు పూలమాలలు దృశ్యాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దొడ్డ శేషాద్రి, దేసు నాగేంద్రబాబు, ఈదర మల్లయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాపట్లకు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు: నరేంద్ర వర్మ



బాపట, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం బాపట్ల పర్యటన కి రాబోతున్నారు. శుక్రవారం మధ్య హ్నం 3 గంటల ప్రాంతంలో పిట్టలవానిపాలెం మం డలం, మంతెనవారి పాలెం గ్రామం లో బాపట్ల నియోజకవర్గం లో ప్రవేశించి అనంతరం బాపట్ల నియోజకవర్గం లో మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించి అనంతరం రాత్రికి బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బస చేసి శనివారం ఉదయం బాపట్ల నుండి బయల్దేరి పర్చూరు నియోజకవర్గం వెళ్తారు అని నరేంద్ర వర్మ తెలిపారు.

## మండలంలో పంట పొలాలను పరిశీలించనున్న చంద్రబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంట పొలాలను అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టించుకోకపోవడంతో పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు చెరుకుపల్లి మండలంలో పంట పొలాలను పరిశీలిస్తారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సాయంత్రం3 గంటల కల్లా అంబేద్కర్ విగ్రహం వద్దకు రావలసిందిగా కోరుచున్నాము అని ఆయన తెలిపారు.

## చంద్రబాబు వెళ్లి మార్గాన్ని పరిశీలించిన: శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మండలంలో పర్యటన సందర్భంగా రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు వారి సోదరులు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు గురువారం చంద్రబాబు నాయుడు మండలంలో వెళ్లే మార్గాన్ని పరిశీలించారు.

# నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని సీఎంఓ నుంచి సమాచారం వచ్చిందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సమాచారం రావడంతో హెలిప్యాడ్ ప్రాంతం, సీఎం పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి కలిసి గురువారం పరిశీలించారు.మిగ్ జాం తుపానుతో నీట మునిగిన పంటలను రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలిస్తారని కలెక్టర్ చెప్పారు. బాపట్ల వద్ద తుపాను తీరం దాటడంతో పంటలు అధికంగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి శుక్రవారం ఉదయం బాపట్లకు చేరుకో నున్న నేపథ్యంలో హెలిప్యాడ్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో తుపాను ప్రభావం, అధికార యంత్రాంగం తీసుకున్న సహాయక చర్యలపై ఫోటో ప్రదర్శన నిర్వహిం చాలని కలెక్టర్ తెలిపారు. నిర్వాసితులైన బాధితులు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడటా నికి ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. వి.ఐ.పి.ల గ్యాలరీ హెలి ప్యాడ్ సమీపంలో ఉండాలన్నారు. కర్లపాలెం మండలం పాత నందాయపాలెం వద్ద నీటిలో ఉన్న మిర్చి పంట, బుద్దాం గ్రామంలో తుంగభద్ర కాల్వ బ్రిడ్జి పక్కనే నీట మునిగిన వరి పంటలను ముఖ్యమంత్రి పరిశీలించే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. తదుపరి కలెక్టరే ట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో హెలిప్యాడ్ చేయాలని లేకుంటే ప్యాడిసన్ పేట వద్ద జాతీయ రహదారిపై హెలిప్యాడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రతా బృందం అధికారులు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, డి పి ఓ దాసరి రాంబాబు తదితరులు ఉన్నారు.

## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష , ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాపట్ల జిల్లాకు విచ్చేయచున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష , ఎస్పీ వకుల్ జిందాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డిసెంబర్ 8న శుక్రవారం జిల్లాలో మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడానికి విచ్చేయుచున్న నేపథ్యం లో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ , జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష , బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి , అధికారులు సంయుక్తంగా డిసెంబర్ 7న గురువారం బాపట్ల లోని హెలీ ప్యాడ్ నుండి కర్లపాలెం మండలం బుద్దం గ్రామం వరకు ముఖ్యమంత్రి పర్యటించు మార్గాన్ని స్వయంగా పరిశీలించి, పంటలు నష్టపోయిన రైతులతో ముఖాముఖి మాట్లాడే ప్రదేశంలో, హెలీ ప్యాడ్ వద్ద, కాన్వాయ్ ప్రయాణించు మార్గంలో బ్యారీకేడ్లు ఏర్పాటు చేసి తీసుకోవలసిన భద్రత పరమైన చర్యల గురించి జిల్లా అధికారులకు సూచనలు చేసినారు. సాధారణ ప్రజలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలలో ట్రాఫిక్ దారిమళ్ళించడానికి తగిన ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

## బాబే రాష్ట్రానికి భవిష్యత్తు: గాయం తిరుపతి రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కుడుములకుంట గ్రామంలో జరుగుతున్న బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతి రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని తిరిగి పంపే రోజులు దగ్గరపడ్డాయని ప్రతి ఒక్కరు ఆలోచించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే మన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రాజారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆచారి, మండల యువ నాయకులు గంగిరెడ్డి రమేష్ రెడ్డి, పాపా బత్తిని లింగయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

# 8,9 తేదీలలో చంద్రబాబు బాపట్ల జిల్లా పర్యటన



- 8న బాపట్ల, 9న పర్చూరు నియోజకవర్గలలో పంటల పరిశీలన
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు

బాపట్ల మేజర్ న్యూస్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగానికి అండగాలని ఇవ్వాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు అన్నారు. గురువారం నీట మునిగిన పంటలను పరిశీలించిన ఆయన బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ తో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్నదాతను వైసీపీ ప్రభుత్వం నిరాదరణకు గురిచేస్తుందన్నారు. రైతు కంట కన్నీరు రాష్ట్రానికి అరిష్టమన్నారు. రైతాంగానికి ధైర్యం కల్పించాల్సిన ప్రభుత్వం రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. రైతాంగానికి అండగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రెండు రోజులపాటు బాపట్ల పార్లమెంటు పరిధిలో పర్యట ిస్తారని ఆయన తెలిపారు. ఈనెల 8వ తేదీన బాపట్ల నియోజకవర్గంలో 9వ తేదీన పర్చూరు నియోజక వర్గంలో తుఫాను ప్రభావంతో నీటమునిగిన పంటలను పరిశీలించి రైతుకు ఒక భరోసా ఇవ్వనున్నారన్నారు. అన్నదాతలను ఇబ్బందులకు గురి చేసిన ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

**8న బాపట్ల నియోజకవర్గ షెడ్యూల్**

8వ తేదీ ఉదయం 9:30 గంటలకు తెనాలి నియోజకవర్గం నందివెలుగు చేరుకుంటారు. అక్కడ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తారు. ఉదయం 10:30 గంటలకు వేమూరు నియోజకవర్గం కూచిపూడి చేరుకుంటారు. అనంతరం నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించి పంటలను పరిశీలించి రైతులను ఓదారుస్తారు. మధ్యాహ్నం1 గంటకు రేపల్లె నియోజకవర్గం చేరుకొని నీట మునిగిన పంటను పరిశీలిస్తారు. అనంతరం 3 గంటలకు బాపట్ల నియోజకవర్గానికి చేరుకుంటారు. అనంతరం పంటలను పరిశీలించి బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాత్రి బస చేస్తారు.

**9న పర్చూరు నియోజకవర్గ షెడ్యూల్**

ఉదయం 9 గంటలకు బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పర్చూరు నియోజకవర్గానికి బయలుదేరుతారు. ఉదయం 9.25 గంటలకు కంకటపాలెం మీదుగా నర్సాయపాలెం చేరుకుంటారు. 9:30 గంటలకు నర్సాయ పాలెంలోని (కొమ్మమూరు కాలువ) లాక్‌లను, వరదతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తారు. 10.25 గంటలకు చెరుకూరు చేరుకుని నీట మునిగిన పంటలను పరిశీలిస్తారు. 10.30 చెరుకూరు, రమణయాపాలెం గ్రామాల మధ్య సాకి వాగును పరిశీలించి దెబ్బతిన్న పంటపొలాలను చూస్తారు. చెరుకూరు నుంచి కొమరనేని వారి పాలెం మీదుగా పోతుకట్ల గ్రామాల మధ్య నల్లగుంట వద్ద పరిశీలిస్తారు. అనంతరం పోతుకట్లలో తుఫానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు వీరన్నపాలెం చేరుకుంటారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఉప్పుటూరు మీదుగా పర్చూరు చేరుకుంటారు. బోడవాడ, అడుసుమల్లి, చిన్న నందిపాడు మీదుగా పెద్దనందిపాడు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు పెద్దనందిపాడు వద్ద నల్లమడ డ్రైయిన్ ను పరిశీలిస్తారు.



## ఘనంగా స్వామి వారికి లక్ష బిల్వర్చ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం లో గురువారం లక్ష బిల్వర్చన మహెూత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజలో రాచాబత్తుని ఓం ప్రకాష్-నాగజ్యోతి, రాచాబత్తుని శివ నాగరాజు-మాలతి, రాచాబత్తుని ధన ప్రసాదు-దివ్య, రాచా బత్తుని చిరంజీవి-లీలా భవాని,రాచాబత్తుని షణ్ముఖ శంకర్-సుప్రియవెంకట నాగలక్ష్మి దంపతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజలను మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ, దండిభట్ల ఛాయానాద్ లు జరిపించారు.ఈ కార్యక్రమాలను కొడాలి శంకర్రావు,వంగర నాగేశ్వరరావు, తిరువీధుల వెంకటేశ్వరరావు (యూత్),కటకం సాంబశివరావు, కొడాలి రామశాస్త్రి, కొడాలి లక్ష్మీ కాంతారావు,కొడాలి పానకాలరావు,బట్టు శివయ్య,కౌతరపు శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## వైపాలెం టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



ఆహ్వానం మేరకు యర్రగొండపాలెం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ముఖ్య నేతలతో కలిసి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యాలయ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని గురువారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి, రహమతున్నీసా మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 12వ తేదీ



రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె జరుగుతుందని కందుకూరు అంగన్వాడీ ప్రాజెక్టులో పరిధిలో ఉన్న టీచర్లు ఆయాలు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీల వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు ఎస్ఏ గౌస్ అంగన్వాడి రాష్ట్ర కమిటీ నాయకులు ఏ అనురాధ అంగన్వాడి కందుకూరు ప్రాజెక్టు లీడర్లు ఉమామహేశ్వరి మస్తానమ్మ కేశవ కుమారి పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులను విధులు నుండి తొలగించాలి

పొన్నలూరు, మేజర్‌న్యూస్: పొన్నలూరు మండలంలో ఉన్న పెద్ద చెరువులో చెట్లను అక్రమంగా అమ్ముకున్న అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరుతో ఇరిగేషన్ అధికారులను విధుల నుంచి తొలగించాలని జనసేన కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్‌కుమార్ డిమాండ్‌చేశారు. గుడ్లూరు మండలానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి ఆధ్వర్యంలో 10 లక్షలు విలువచేసే పచ్చని చెట్లను నరికివేసి అమ్ముకోవడం జరిగిందని సునీల్, మధు ,హరిబాబూలతో జెసిబిలతో పనులు చేయించినా వ్యక్తి ఆంజనేయులు, ప్రభుత్వం నుండి చెట్లు కొట్టుకోవడానికి పర్మిషన్ తీసుకున్నాము అని ఆంజనేయులు అనే వ్యక్తి చెప్పడంతో మేము కూలికి మాత్రమే వచ్చాము అని జెసిబి ఓనర్లు అంటున్నారు. ఆంజనేయులు అనే వ్యక్తి పైన అధికారులు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వెను ఈ అవినీతిలో ఇరిగేషన్ అధికారులు పాత్ర కూడా ఉంది అని ప్రజలు అటున్నారని మనోజ్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంపదను తరలించిన వ్యక్తి పైచర్యలు తీసుకోని పక్షంలో జనసేన ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామన్నారు.

## జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని స్వీట్ షాపు జహంగీర్ బాషా ఇటీవల ఆకస్మిక మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు పరామర్శించారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.



## కలెక్టర్ , జడ్పీ చైర్‌పర్సన్‌తో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి ఎన్‌సిసి క్యాడెట్లు

కందుకూరు, మేజర్‌న్యూస్: సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులో జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో ప్రకాశం ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు. యుద్ధంలో మరణించిన, శాశ్వత అంగవైకల్యం కలిగిన మాజీ సైనికులు, ప్రస్తుతం సైన్యంలో సేవలందిస్తున్న సైనికులు మరియు వారి కుటుంబాల యొక్క పునరావాసం మరియు వారి సంక్షేమం కోసం, మీ వంతు స్వచ్ఛందంగా విరాళాలు అందించి సైనికులకు మేమున్నామని భరోసా కల్పించాలని ఆశిస్తూ స్వచ్ఛంద విరాళాల సేకరణ కార్య క్రమంలో పాల్గొనడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్,జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఎన్‌సిసి విద్యార్థులు అభినందించారు.



## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: తుఫాను నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా కందుకూరు నియోజకవర్గం లో పంటలు కోల్పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు బుధవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లోని ప్రజలు అధిక శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత రెండు మూడు సంవత్సరాలుగా సకాలంలో వర్షాలు లేక పంటలు సాగులేక వరుసలు బాట పడుతున్న వైనం ప్రభుత్వ నివేదికలే తెలుపుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం మెట్ట ప్రాంతాల్లో సాగుచేసిన అపొగాకు మినుము మిరప పంటల సాగుపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు రైతులు ఆవేదంతో విలవిలాడుతున్నారని అన్నారు. వేణు వెంటనే పంటల నష్టాన్ని గుర్తించి సర్వే చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులు పక్షాన సిపిఐ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దళిత నాయకుడు కుంచాల

పొదిలి , మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా దళిత నాయకుడు కుంచాల నాగరాజు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ కుంచాల నాగరాజు విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ స్వర్గీయ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సాని కొమ్ము పిచ్చి రెడ్డి శిష్యుడిగా మొట్టమొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వాదిగా కాంగ్రెస్ పార్టీలో 2019 ఎన్నికల వరకు పనిచేశారాన్నారు. గతంలో కుంచాల నాగరాజు కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు నిర్వహించారని, 2004లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా, 2017-18 లో



జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పలు బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. 2019 ఎన్నికల సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాగరాజు సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరం అని ఆయనకి పార్టీలో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని సైదా పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కుంచాల నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే దళితులకు బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు రక్షణగా వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని అందువలననే తాను కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నానని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మండలంలో కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## యువకుడి ఆత్మహత్యయత్నం ఘటనపై మంత్రి సురేష్ సీరియస్

### - సంఘటనపై ఆరా తీసిన మంత్రి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో యువకుడి ఆత్మహత్యాయత్నం సంఘటనపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులతో మాట్లాడారు సంఘటనను సీరియస్‌గా తీసుకున్న మంత్రి సురేష్ పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఆయన కోరారు మోజస్‌కు మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకునే వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాన్ని ముఖముఖిగా తాను కలిసి మాట్లాడుతానని, ఇటువంటి సంఘటనలో ఎవరు దోషులుగా తేలినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. వైద్యాశాలలో ఉన్న మోజెష్ తల్లిదండ్రులతో మంత్రి ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

## అనివేటి మండప నిర్మాణానికి రూ . 25 వేల విరాళం

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం రెండవదశ నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండప నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. భక్తులు తమ వంతు



విరాళాలు అందజేస్తున్నారు. గురువారం బోరుబోట్ల వెంకట కృష్ణసాయి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని భానుమతి 25వేల రూపాయలు అనివేటి మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంకమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులకు, దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కమిటీ సభ్యులు కొండూరు వసంతరావు కొడాలి కోటేశ్వరరావు, మాదాల మాల్యాద్రి ఉన్నారు.

## తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు బిళ్ళా చెన్నయ్య అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా భట్టి విక్రమార్క ప్రమాణం స్వీకారం చేశారు. పార్టీ అధిష్టానం దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టిని రెవెన్యూ శాఖా కేటాయించి, డిప్యూటీ సిఎంగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య ఆయనకు అభినందనలు తెలియజేశారు. 30 ఏళ్ల సుధీర్ఘ దళిత ఉద్యమంలో చురుకైన పాత్ర పోసించిన బిళ్లా చెన్నయ్యకు అత్యంత అప్తుడైన భట్టికి



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం పదవీ రావడంపై హర్షం వ్యక్తం చేశారు. దళిత జాతి హక్కులకై సమస్యల పరిష్కారానికై పోరాడుతున్న మాలమహానాడుకు వెన్నుదన్నుగా నివాలని అనేక సందర్భాల్లో ఆయన కోరినట్లు బిళ్ళా చెన్నయ్య తెలియజేశారు.

## రసూల్‌ను అభినందించిన చంద్రబాబు

పామూరు, మేజర్‌న్యూస్: మన టిడిపి సోషల్ మీడియా యాప్‌ను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను, టిడిపి యాప్ ద్వారా చేరవేస్తున్న షేక్ రసూల్‌ను టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందిస్తూ లేఖను పంపారు. మండలంలోని కందుల వారి పల్లి గ్రామానికి చెందిన షేక్ రసూల్ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అధికార పార్టీ అన్యాయాలను ప్రజలకు తెలియపరుస్తూ పదివేల పాయింట్లు సాధించడం పట్ల చంద్రబాబు అభినందనలు పంపారు. సోషల్ మీడియా



ప్లాట్ఫారంలో మన టిడిపి పేజీలను ఫాలో అవుతూ పోస్టులకు లైక్ చేస్తూ మీరు స్పందిస్తున్న తీరు అభినందనీయమని సన్నిహితులు, బంధుమిత్రులకు కూడా సోషల్ మీడియాలో మన టిడిపికి సపోర్ట్ చేసేలా ప్రోత్సహించాలని కోరుతూ అభినందన లెటర్‌ను పంపినట్లు రసూల్ తెలిపారు.

# తుఫాను బాధితులకు సాయం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి తుఫాను బాధితులకు తన వంతు సాయం అందజేసి ప్రజల పక్షపాతి అని నిరూపించుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు సెయింటాన్స్ స్కూల్



పక్కన ఉన్న రోశయ్య ఎస్సీ తమిళ కాలనీ వాసులు తుఫాను కారణంగా నిరాశ్రయులు కాగా విషయం తెలుసుకున్న కరణం బలరాం గురువారం కాలనీ వాసులకు నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ తుఫాను బాధితులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సాయం తప్పని సరిగా అందుతుందని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకర్‌రావు, మున్సిపల్ కమీషనర్ కె రామచంద్రారెడ్డి, జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, కోంద్రు బాబ్జి, ఆసాది అంకాలరెడ్డి, సల్లూరి అనిల్, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

చీరాల, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ పోతుల సునీత మరియు సీనియర్ వైసీపీ నాయకుడు పోతుల సురేష్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామానికి చెందిన అవ్వారు సరస్వతికి గొర్ల వీరాంజ నేయులుకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా పోతుల సునీత, పోతుల సురేష్‌లు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ



సందర్భంగా పోతుల సునీత మరియు పోతుల సురేష్‌లు మాట్లాడుతూ అవ్వారు సరస్వతికి రూ. 3లక్షలు, గొర్ల వీరాంజనేయులుకి రూ. 1.80లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్లెల బుల్లిబాబు, అవ్వారు ఆదినారాయణమూర్తి, అవ్వారు మోహనరావు, గుమ్మడి ప్రకాష్, బూదాటి బుడ సుబ్బారావు, బోదాటి రఘురామారావు, మంచా వెంకట్, నాగవల్లి ప్రసాద్, నూతక్కి పుల్లయ్య, షేక్ ఆసియా, దేవరపల్లి ఇస్సాకు, గొర్ల రాజు, పులిగొర్ల సుబ్బారావు తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక చట్టాన్ని తొలగించాలి

చీరాల, మేజర్ న్యూస్: ప్రజలకు భూ సమస్య తలెత్తినప్పుడు రెవిన్యూ అధికారు విచక్షణ మీద ఆధారపడే అవకాశమున్న ప్రజా వ్యతిరేఖ చట్టాన్ని తక్షణమే తొలగించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ ఆధ్వర్యంలో గురువారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేఖంగా న్యాయవాదులు పట్టణంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ వాదులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా



ఏర్పాటుచేసిన భూ చట్టంలో రాజకీయ జోక్యం ఉండే అవకాశం ఉందన్నారు. ఈ చట్టం ద్వారా కోర్టుకు వెళ్లి న్యాయం పొందే అవకాశం పేదవాడికి లేదని, రాష్ట్ర స్థాయి రెవిన్యూ ట్రిబ్యునల్ తీర్పులపై మాత్రమే హై కోర్టును ఆశ్రయించవచ్చని చట్టంలో పేర్కొన్నారన్నారు. ఈ ప్రజా వ్యతిరేఖ చట్టాన్ని తొలగించకపోతే పేదవాడికి అన్యాయం జరుగుతుందని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పుష్పరాజు, భాను, మస్తాన్‌రావు తదితర న్యాయవాదు లతో పాటు గజవల్లి శ్రీనివాసరావు, కౌతారపు జనార్ధనరావు, గూడూరు శివరాంప్రసాద్, కొండయ్య, బాబురావు, లింగం జయరాజు, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో కొట్టుకుపోయిన

# నల్లవాగు వంతెన

**నిలిచిన చెరువుకొమ్ముపాలెం వాసుల రాకపోకలు**

**జార్లపాలెం మీదుగా కొనసాగుతున్న ప్రయాణం**

**పరిశీలించిన అధికారుల బృందం**



అద్దంకి మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో అద్దంకి చెరువుకొమ్ముపాలెం మధ్య నల్లవాగుపై బ్రిడ్జి కొట్టుకుపోయింది. దీంతో గ్రామస్తులు మండల కేంద్రమైన అద్దంకి చేరాలంటే జార్లపాలెం మీదుగా చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి వస్తుంది. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా పంగులూరు మండలం రామకూరు నుంచి ప్రారంభమైన ఈ వాగు వర్షపు నీటి ఉధృతి పెరిగింది. దీంతో వాగు పై ఉన్న కల్వర్టు పూర్తిగా ధ్వంసమై కొట్టుకుపోయింది. గ్రామం నుంచి ప్రతిరోజు అద్దంకి పట్టణానికి వచ్చే విద్యార్థులు, గ్రామం నుంచి అద్దంకి తరలించే పాలు కూరగాయలు వంటివి మరో ఐదు కిలోమీటర్లు అదనంగా తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎంపీడీవో దేవసేన కుమారి, పంచాయతీరాజ్ డిఈ రమేష్, ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి మల్లికార్జునరావు కలసి వాగును పరిశీలించారు. తాత్కాలిక ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించాలని, తదుపరి శాశ్వత చర్యలు చేపట్టేందుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపేందుకు నిర్ణయించారు.

# ఎరిక్షన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన మెహరున్నీసా



పొదిలి,మేజర్‌న్యూస్ : యర్రగొండపాలెం నియోజకవర్గంలో నూతనంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదినోత్సవ వేడుకలు కూడా జరిగాయి. అంగన్‌వాడీ, డ్వాక్రా ఒంగోలు పార్లమెంటు ప్రదాన కార్యదర్శి షేక్.మెహరున్నీసా బేగం ఎరిక్షన్ బాబును కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. మార్కాపురంలోని ఆయన నివాసంలో పొదిలి



వాసులు కలిసి జన్మదినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. కేక్ కట్ చేశారు. కేక్ తినిపించారు. కార్యక్రమంలో మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వరరెడ్డి, ఆయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డి, మీగడ అంజిరెడ్డి, కీసరి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలిగండ్ల సచివాలయంలో జగనే ఎందుకు కావాలంటే...



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం వెలిగండ్ల సచివాలయం పరిదిలో గురువారం జరిగింద. ముఖ్య అతిధిగా ఎంపిపి మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు మాట్లాడుతూ ప్రజలకు మరింత మేలు చేసేందుకు వైసీపీ మరొక సారి అదికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మోరా శంకరెడ్డి, సచివాలయం కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, సిద్దాబీనబీ, వైస్ ఎంపిపి మెట్టు వెంకటరెడ్డి, ఎంపిడిఓ అద్దంకి శ్రీనివాస్ మూర్తి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వైసీపీ జండాను ఆవిష్కరించారు. ఇంటింటికి తిరిగి ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సేకరణలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

# రేషన్ బియ్యం పట్టివేత

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక కందులాపురం సెంటర్‌లో పేదలకు పంచవలసిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా కంభంలోని విలేకర్లు అటుగా వెళ్తున్న సమయంలో పరిస్థితిని గమనించి టెలిఫోన్ ద్వారా గొడౌన్ డిటి ప్రసాద్‌కు సమాచారం అందించారు. దీంతో డిటి హుటాహుటిన స్పందించి రేషన్ బియ్యం బండి (ఏపి 39 యుకె 0037)ని అదుపులోకి తీసుకున్నారు. అందులో ఉన్న 36 అక్రమ రేషన్ బియ్యం బస్తాలతో పాటు బండిని నేరుగా కంభం మండల తహశీల్దార్ కార్యాలయంలో అప్పగించారు. రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న బొలోరో డ్రైవర్ని వివరణ కోరగా బేస్తవారిపేటలోని వాసు అనే వ్యక్తి ద్వారానే అక్రమ రేషన్ తరలింపు జరుగుతుందని తెలిపారు. అనంతరం గోడౌన్ డిటి ప్రసాద్ కేసు నమోదు చేసుకుని సంబంధితపై అధికారులకు, జాయింట్ కలెక్టర్‌కు సమాచారం అందించారు.

# మిచాంగ్ తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలి

**–సిపిఐ సెక్రటరీ వెంకట రత్నం డిమాండ్**




పొదిలి,మేజర్‌న్యూస్ : మిషాంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సిపిఐ పొదిలి మండల సెక్రటరీ కె.వెంకటరత్నం డిమాండ్ చేశారు. పొదిలి మండలంలో కంది, మిర్చి, బొబ్బర్లు, పొగాకు తదితర పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. వ్యవసాయశాఖ అధికారులు వెంటనే పంట నష్టం వివరాలను ప్రభుత్వానిక పంపాలన్నారు.

# ప్రమాదవశాత్తు వాగులోపడి వ్యక్తిమృతి

కారంచేడు, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనంతో వాగును దాటే క్రమంలో అదుపు తప్పి వాగులో పడి వ్యక్తి దుర్మరణం పొందాడు. ఈ దుర్ఘటన గురువారం



స్థానిక స్వర్ణ–కారంచేడు రోడ్డులో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు కారంచేడు గ్రామానికి చెందిన దగ్గుబాటి కిశోర్‌కుమార్(61) ఇంకొల్లులో నివాసముంటున్నాదు. సొంత పని నిమిత్తం గురువారం ఇంకొల్లు నుంచి కారంచేడు ద్విచక్ర వాహానంపై బయలుదేరాడు. ఈ క్రమంలో స్వర్ణ–కారంచేడు మధ్య వున్న సప్టాపై తుఫాన్ కారణంగా నీరు వేగంగా ప్రవహించడంతోకిషోర్‌కుమార్ వాగును దాటే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ద్విచక్ర వాహానం అదుపు తప్పి నీటిలో కొట్టుకుపోగానీటిలోమునిగిన కిషోర్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకుని, మృత దేహాన్ని పరిశీలించి, శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని చీరాలఏరియా హాస్పటల్‌కు తరలించారు. ఈ మేరకు వివరాలు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

## చేపల వేటకు వెళ్లి ... చెరువులో పడి వ్యక్తి మృతి



ఫైల్ ఫోటో ఇర్ఫాన

కంభం, మేజర్‌న్యూస్: కంభం పట్టణానికి చెందిన నాయక్ వీధికి చెందిన యువకుడు ఇర్ఫాన కంభం చెరువుకు చేపల వేటకు వెళ్ళి వలలో పెద్ద చేప పడడంతో దాన్ని లాగే ప్రయత్నంలో చెరువులో జారిపడ్డాడు. వెంటనే పక్కన చేపలు పడుతున్న వారు అతనిని బయటకు తీశారు. అప్పటికే యువకుడు మృతి చెందినాడు. మృతదేహాన్ని పోలీసులు కంభం ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సిఐ రాజేష్ కుమార్ ఆదేశాల మేరకు సంఘటనపై కంభం ఎస్సై పులి రాజేష్ విచారణ జరుపుతున్నారు.

# రాజ్యాంగ ఆవశ్యకత గురించి అందరు తెలుసుకోవాలి

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఆంజనేయులు

2 తాళ్లూరు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగంలో భారత ప్రజలకు పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచనలను బావ ప్రకటనలోను, విశ్వాసములోను, నమ్మకములోను, ఆరాధనలోను స్వేచ్ఛను ప్రజలందరికీ సమానంగా ఇచ్చిన ఈ రాజ్యాంగాన్ని గురించి విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తాళ్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఆంజనేయులు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం దినోత్సవ సందర్భంగా గతవారంలో భారత రాజ్యాంగ విశిష్టపై కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఎం.మోహన్ రావు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు పెంపొందించుకొని విద్యార్థి, విద్యార్థులు భారత రాజ్యాంగం



స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎం శ్రీధర్, కోటేశ్వరరావు, డి.రాములు, అంజిబాబు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కృష్ణ చైతన్య

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫాను ప్రభావం వల్ల మండలంలో దెబ్బతిన్న పంటలను రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ అద్దంకి వైసిపి ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య పరిశీలించారు మండలంలోని కొమ్మాలపాడు సజ్జాపురం గ్రామాలలో తుఫాను దాటికి దెబ్బతిన్న మిర్చి అరటి సెనగ పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా కృష్ణ చైతన్య



మాట్లాడుతూ పంట నష్టం వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం వివరాలను నమోదు చేస్తున్నారని నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం అందేలా తప్పనిసరిగా కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు మిర్చి పంట సాగుకు లక్షల్లో అప్పులు చేసి పండించామని చేతికి వచ్చే సమయానికి తుఫాను ప్రభావంతో నష్టపోయామని రైతులు కృష్ణ చైతన్యకు వివరించారు తప్పనిసరిగా నష్టపరిహారం అందిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు ఏల్చూరు ఎస్టి కాలనీలో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ప్రభుత్వ సాయం అందేలా చేస్తామని బాధితులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చింతా రామారావు జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు తేలప్రోలు వెంకటరావు కొమ్మలపాడు సజ్జాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి

## - మారెళ్ళ సుబ్బారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్నవారిని దయగల హృదయంతో ఆదుకోవాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. గురువారం సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా ఆధ్వర్యంలో కష్టాల్లో ఉన్న దివ్యాంగురాలుని ఆదుకున్నారు. వివరాల్లోకి వెళితే దొనకొండ మండలం సంగాపురం గ్రామంలో నివసిస్తున్న దివ్యాంగురాలు ఇప్పిలి కనక లక్ష్మిని ఆటో డ్రైవర్ యాక్సిడెంట్ చేయడం వలన కుడికాలు విరిగి నడవలేని పరిస్థితిలో ఉన్నది వైద్యులు కాలు ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. ట్రీట్మెంట్‌కి డబ్బులు లేక ఇబ్బంది పడుతుంది. ఈమె భర్త మున్నయ్య పుట్టిగుడ్డివాడు గతంలో సూర్య శ్రీ ట్రస్ట్‌లో నివసిస్తున్న వీరికి వివాహం కూడా జరిపించడం జరిగింది. ఈ దంపతులకు జీవనో పాధికి ట్రస్ట్ ద్వారా చిల్లర దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు కనకమహాలక్ష్మికి కాలు



ఆపరేషన్ కు దాతల సహకారంతో సర్దార్ భాషా. మారెళ్ళ సుబ్బారావుల చేతుల మీదుగా43 వేల రూపాయలు కనక లక్ష్మికి అందచేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దివ్యాంగురాలు కనకలక్ష్మి కాలు తీసేసి పరిస్థితిలో సర్దార్ సంప్రదించి తన బాధని వ్యక్తం చేశారని, వెంటనే స్పందించి మానవత్వంతో దాతలు మండవ గీత 22వేలు. బొబ్బూరి సురేష్ 12300. సుమంత్ బొద్దులూరి 10 వేల రూపాయల సహకారంతో కాలు ఆపరేషన్ చేయించారని తెలిపారు. సర్దార్ బాషా మాట్లాడుతూ దివ్యాంగుల మునయ్య కనక లక్ష్మి దంపతులకు ట్రస్ట్ అన్ని విధాలుగాఅండగా ఉంటుందని తెలిపారు.

# మాజీ కేంద్ర మంత్రి పులి వెంకట రెడ్డి వర్ధంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: దివంగత కేంద్ర కార్మిక శాఖ మాజీ మంత్రి పులి వెంకటరెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్కు నందు ఆయన మనవరాలు మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి దంపతులు, పులి లక్ష్మి, 17వ వార్డు కౌన్సిలర్ దేవకీ రాజీవ్ స్వర్గీయ పులి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పులి వెంకటరెడ్డి వెలిగండ్ల సమితి ప్రెసిడెంట్‌గా, రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా మూడుసార్లు, పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారని అన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం పులి వెంకటరెడ్డి ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులి నాగేంద్ర, రుద్ర, సందాని, పాచ్చు, మన్సూర్, భారత్ గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌమరదశలోని బాలికలు శారీరక ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

## - జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మారుతున్న జీవనశైలి వలన కౌమరదశలోని బాలికలు తమ శారీరక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉన్నట్లయితే భవిష్యత్తులో ఆరోగ్యసమస్యలు తలెత్తకుండా నివారించవచ్చునని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. గురువారం చీమకుర్తిలోని బూచేపల్లి




ఇంజనీరింగ్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక చీమకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిదిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరై మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టరు.బి.జవహర్ హాజరై మాట్లాడుతూ ఆడపిల్లలు ఎదిగే క్రమంలో శారీరకంగా వస్తున్న మార్పులను అవగాహన చేసుకుంటూ దానికి తగినట్లుగా పోషకాహారం తీసుకుంటూ ఆధునిక టెక్నాలజీ, సోషల్ మీడియాను పరిమితంగా వాడుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టరు.బి.లక్ష్మిశారద, డాక్టరు.సంధ్య మాట్లాడుతూ రక్తహీనత, బుతుచక్ర సమస్యలు, ప్రత్యుత్పత్తి వ్యవస్థపై ప్రభావం చూపుతున్న ఆధునిక జీవన విధానం తద్వారా వివాహనంతరం వస్తున్న సంతాన సాఫల్యత సమస్యలు వాటిని అధిగమించడం కొరకు ఇప్పటి నుంచే తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర విషయాల గురించి విద్యార్థినిలకు





అవగాహన కల్పించారు. ఇంకా ఏమైన సమస్యలు ఉంటే డాక్టరు.బి.లక్ష్మిశరద ను స్థానిక జవహర్ నర్శింగ్ హోమ్‌లో సంప్రదించుటకు ఉచిత ఓ.పి.కార్డులను 300 మంది విద్యార్థినులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కోఆర్డినేటర్ చలువాది బదరీనారాయణ, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి చలువాది రమేష్, బివియస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కోటిరెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ కార్యకర్తను పరామర్శించిన డా.రఫీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని కంచిపల్లె గ్రామ పంచాయతీ దాసరి కృపయ్య ఆరోగ్యంబాగోలేక నంద్యాల జిల్లాలోని ఇండస్ హార్ట్ హాస్పిటల్ నందు ఏంజియోగ్రామ్ సర్జరీ జరిగిన విషయం తెలుసుకున్న డా.రఫీ, ఏపీ టీయస్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ హాస్పిటల్‌కు వెళ్లి కృపయ్య ఆరోగ్యం పరిస్థితి తెలుసుకొని నువ్వు భయపడవద్దు నీకు నేను ఎల్లవేళలా అండగా వుంటానని చెప్పి అక్కడ వున్నా డాక్టర్స్‌ను మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు.



# వధూవరులకు కరణం బలరాం శుభాకాంక్షలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేశారు. మండలంలోని తోటవారిపాలెం పంచాయితీ పరిధిలోని రంగారావుపేట నివాసి అయిన గుమ్మడి



చిన్నబాబు కుమారుడు ప్రవీణ్‌కుమార్-ప్రత్యూషల వివాహ వేడుక గురువారం జరిగింది. ఈ సందర్భంగా కరణం బలరాం ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులకు అంక్షింత లు వేసి తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరికూటి అమృతపాణి, జంజనం శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బండారు శివ పార్వతి, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల సాంబశివరావు, చుండూరు వాసు, బిట్రా శ్రీను, దేవరపల్లి బాబురావు, పర్వతనేని శ్రీనివాసరావు, దామర్ల శ్రీకృష్ణ, చిరంజీవి మాస్టార్, బండారు జ్వాల తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబు కావాలంటే బాబు రావాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం పంచాయతీలో గల వెంకటరాయణి పల్లి ఎస్సీ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం బూత్ ఇంచార్జ్ ఎస్.రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జాబ్ కావాలి అంటే బాబు రావాలి రాష్ట్రం బాగుపడాలంటే



మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అత్యధిక జార్టీతో గెలిపించవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపాలిటీ అత్యవసర సమావేశం

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ అత్యవసర సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ డివిఎస్ నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సంభందిత అధికారులు హాజరు కావాలని కోరారు.

## జగన్‌ను గద్దె దించడమే జనసేన లక్ష్యం

### - కల్యాణ్ ముత్యాల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సైకో పాలనలో అన్నీ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, జగన్‌ను గద్దెదించడమే జనసేన లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కల్యాణ్ ముత్యాల అన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనతో ఒంగోలు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన జనచైతన్య యాత్ర గురువారం 55వ రోజుకు చేరుకుంది. 28వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్ ఆధ్వర్యంలో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఇంటింటికి కరపత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ ముత్యాల మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని ధ్వజమెత్తారు. గద్దినెక్కిన నాటి నుండి అభివృద్ధి లేకుండా పోయిందని, జగన్మోహన్ రెడ్డికి ఓటు బ్యాంక్ రాజకీయాలు మీద ఉన్న శ్రద్ధ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో లేదని, అలాంటి ఈ తరుణంలో పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తికి అండగా నిలుస్తామని మా మద్దతు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష,మరియు జనసేన నాయకులు చెన్ను నరేష్, పఠాన్ కాలేషా, యాదల సుధీర్, రాము తీగల, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు తెలియాలి

### - మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు





దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచేయాలని, ప్రతి పక్ష నాయకులపై పెడుతున్న అక్రమ కేసులు గురించి ప్రజలకు కార్యకర్తలు వివరించాలని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు కోరారు. దర్శిలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుమాట్లాడుతూ రాష్ట్రం లోఅభివృద్ధి జాడే లేదని జగన్ చేస్తున్న అవినీతే కనపడుతుందని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో ఓటరు లిస్టు పరిశీలించి ఏవైనా అర్హులైన ఓట్లను చేర్పించడం, అలాగే డెత్ మరియు దొంగ ఓట్లను గుర్తించి ఫారం 7 పెట్టి తీసివేసేవిధంగా చేయాలని, అదే విధంగా నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 18వేల ఇళ్లు తిరిగి ప్రభుత్వం వచ్చిన వెంటనే అందించబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బాండ్ లు అందజేయడం జరిగిందని మిగిలిన వారికి కూడా అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో దర్శి, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ నాయకులు మందలపు వెంకట్రావు, కాట్రాజు నాగరాజు, ఐటిడిపి ఛాంపియన్ సందు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే మహిళా సంక్షేమాభివృద్ధి : ఎమ్మెల్యే స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మహిళల సంక్షేమ అభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యపడుతుందని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి సూచించారు. గురువారం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని గోల్డెన్ కంపెనీ పరిసర ప్రాంతంలోబాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహిళలసంక్షేమం కొరకు వివిధ రకాల ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రేషన్ కార్డు లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకం ద్వారా 15000రూపాయలు అమలు చేస్తామన్నారు. మహిళాలు అభివృద్ధి కోసం మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచితం బస్సు, 1500 చేయూత పథకాలను అందిస్తామన్నారు. ఎస్సిల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలును ప్రవేశపెట్టిన ఘనత టీడీపీకే సాధ్యమైనదన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం తెదేపా అన్నారు. ప్రతి ఇంటికి త్రాగు నీటిని కుళాయిలు ఏర్పాటు చేసి రామతీర్థం నీటిని అందించడం జరిగిందని, ఈ ప్రభుత్వంలో దానిని నిర్వీర్యం చేసారన్నారు. నిరుపేద కుటుంబానికి రూ.5వేలు కరెంటు బిల్లు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంత కరెంటు బిల్లు ఎప్పుడైన వచ్చిందని మహిళాను అడిగారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి తిరిగి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, ఒంగోలు పార్లమెంట్ లీగల్ సెల్లో అధ్యక్షుడు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, కూనపురెడ్డి సుబ్బారావు, సన్నీ బోయిన మాలకొండయ్య, గుదే వెంకటేశ్వర్లు, మండల ఐటీడీపీ అధ్యక్షులు తుమ్మ కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాల్లో ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల టీడీపీ నాయకుడు వెన్నా రమణా రెడ్డి కుమారుడు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొలిత మండలములోని పాపాయిపల్లి గ్రామంలో జొన్నలగడ్డ వారి పెళ్లి



కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వెదుళ్ళ చెరువుగ్రామంలో నూతనంగా నిర్మించిన గంజి పరమేశ్వర్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు అనంతరం వెన్నవారిపల్లెలో వివాహానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కే.రవీంద్ర భూపాల్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు విజయభాస్కర్ రెడ్డి, సాల్మన్ రాజు, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, గోన ప్రతాప్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సాయంత్రం స్థానిక బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి తారాజువ్వలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ



కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుంపా. ఎలమందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కష్టపడి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ముందుగా బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### - రానున్న ఎన్నికల్లో వైకాపాను గద్దె దింపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు - మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల





పొదిలి,మేజర్‌న్యూస్: రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు.గురువారం స్థానిక నాల్గవ వార్డులో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న కందులకు మహిళలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.ముల్లా ఖుద్దూస్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా కందుల మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా సర్వనాశనం చేసిందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,మండల కన్వినర్ మీగడ ఓబులరెడ్డి,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,జిల్లా కార్యదర్శులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పొల్లా నరసింహారావుయాదవ్, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు,మాజీ ఎంపిటిసిలు మాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం, మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,షేక్ షాహీద్,వీరిశెట్టి సురేష్,షేక్ మౌలాలి,గన్‌మెన్ నజీర్,షేక్ సందానీ,ముల్లా ఖయ్యుం,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ,ముల్లా నాయబ్‌రసూల్,టెంట్‌హౌస్ రాము,ముని శ్రీను,టెంట్‌హౌస్ రాము,షేక్ అల్లబకాష్,యూత్ నాయకులు షేక్ కాలేషా,మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# తుపాను బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం

## తెదేపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. నేడు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్నట్లు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో వేమూరు, తెనాలి, బాపట్ల నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటిస్తారు. శుక్రవారం రాత్రికి బాపట్లలోనే బస చేసి 9వ తేదీ శనివారం పర్చూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటిస్తారు. తుపానుకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అనంతరం చంద్రబాబు రైతులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పనున్నారు. ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. మిచౌంగ్ తుఫాన్ మొత్తం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. ప్రధానంగా రైతాంగానికి చెప్పలేనంత నష్టం వాటిల్లింది. కోతకు వచ్చిన వరిపైరు నీళ్లపాలై అన్నదాతకు గుండెకోత మిగిల్చింది. తిరిగి కోయడానికి వీల్లేని విధంగా వరిపైరు పనికిరాకుండా పోయింది. ఇప్పటికే కోసి వదిలేసిన వరి మొత్తం నీళ్లల్లో మగ్గిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం ఒక్క 10 శాతం వరిపైరు మాత్రమే రైతుల చేతికి అందింది. మిగిలిందంతా నీళ్లపాలయిందనే చెప్పాలి. వరితో పాటు మిర్చి, పత్తి, పొగాకు పంటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. పొగాకు పైరు నీటి తో తడవడం వల్ల ఆకులో నాణ్యత తగ్గి మొత్తం సూరగా మారే పరిస్థితి. మిర్చి పైరు ఎక్కువగా తెగుళ్లబారిన పడే ప్రమాదముంది. వేరుశనగ పైరు మొత్తం మట్టి ఇసుకతో కప్పబడి నామరూపాల్లేకుండా పోయింది. రైతుల కన్నీళ్లు తుడవడం మానేసి ఎప్పటిలానే ఉత్తుత్తి మాటలతో, ఉపన్యాసాలతో సరిపెట్టాడు. జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి జగన్ రెడ్డి ఏం చేయబోతున్నాడో చెప్పాలన్నారు.





# ఆర్థిక చేయూతకు 'మహిళా శక్తి ఆటో పథకం'

## 12 మంది స్వయం సహాయక సభ్యులకు ఆటోలు అందజేత
## జెండా ఊపి ఆటోలు ప్రారంభించిన కలెక్టర్, మేయర్, జడ్పీ చైర్‌పర్సన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సంఘాలలోని మహిళలు మెరుగైన జీవనోపాధితో మరింత ఆర్థిక స్వావలంబన సాధించేలా 'మహిళా శక్తి ఆటో పథకం' ఎంతగానో ఉపయోగపడుతుం దని కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. డి.ఆర్.డి.ఏ-వై.ఎస్.ఆర్.కె.పి. ఆధ్వర్యంలో జిల్లా లోని 12 మంది ఎస్.సి., ఎస్.టి. స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేకుండా ఈ పథకం కింద రూ. 35,66,945 లు విలువైన ఆటోలను గురువారం కలెక్టరేట్లో ఆయన అందించారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి జెండా ఊపగా, లబ్ధిదారులు తమ ఆటోలను ర్యాలీగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద లబ్ధిపొందడానికి మహిళలకు ఈ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండడంతోపాటు 18-45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని చెప్పారు. లబ్ధిదారులు కోరుకున్న ఆటో మోడల్ ఖరీదులో 10 శాతం వాటాను ముందుగా ఎస్.హెచ్.జి. పొదుపు ఖాతాలో జమ చేయాల్సి



ఉంటుందన్నారు. లబ్ధిదారుల పేరు మీదనే ఆటో రిజిస్ట్రేషన్, ఆటోకు మరియు లబ్ధిదారుకు తప్పని సరిగా ఇన్సూరెన్స్ చేయాలని చెప్పారు. ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ నిధుల నుండి వడ్డీ లేని రుణంగా ఈ అప్పు ఇస్తామని, దీనిని 48 నెలల పాటు వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుత లబ్ధిదారులలో 9 మంది ఎస్.సి.లు, ముగ్గురు ఎస్.టి.లు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరికి మంజూరు చేసిన ఒక్కో ఆటో ఖరీదు మోడల్ను బట్టి కనిష్టంగా రూ. 2,53,000 ల నుంచి గరిష్ఠంగా రూ.3,35,000 ల వరకు ఉన్నట్లు చెప్పారు. డ్రైవింగ్ వచ్చిన, లైసెన్స్ కలిగిన మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళలు ఏ రంగంలోనూ తీసిపోరని, ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేయాలని ఆయన సూచించారు. జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని విధాల అండగా ఉంటున్నారని అన్నారు. ఈ దిశగా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మేయర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వశక్తితో నిలబడేలా ఆటోలు నడపడానికి ముందుకు రావడం మహిళా శక్తికి నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. రవికుమార్, డి.టి.సి. ఆర్.సుశీల, డి.పి.ఎం.,లు, ఏ.పి.ఎం.లు, బ్యాంకు అధికారులు ఉన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులదే కీలకపాత్ర

## ప్రత్యేక శిక్షణలో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలు సజావుగా, సక్రమంగా జరిగేలా చూడడంలో సెక్టారు అధికారులు (ఎస్.ఓ) పోలీసు సెక్టారు అధికారు(పి.ఎస్.ఓ)లదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్‌కుమార్ అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు ఈ దిశగా విధులు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఎస్.ఓ.లకు, పి.ఎస్.ఓ.లకు గురువారం ఒంగోలు జి.జి.హెచ్. ఆడిటోరియంలో ప్రత్యేక ఓరియంటేషన్ నిర్వహించారు. విధుల నిర్వహణపై కలెక్టర్ తో పాటు ఎస్.పి మలికా గర్గ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలు, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎన్నికలు సజావుగా జరిగేలా చూసే గురుతర బాధ్యత ఎస్.ఓ.లు, పి.ఎస్.ఓ.లపై ఉందన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందుగానే వీరిని నియమించడమే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ఎస్.ఓ.లకు మెజిస్టీరియల్ అధికారాలు వస్తాయన్నారు. కావున తమకు కేటాయించిన సెక్టార్లలోని పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాప్, స్థానిక పరిస్థితులు, పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి ఓటర్లకు ఉన్న మార్గాలు, వివిధ రూపాలలో అడ్డంకులు ఎదురయ్యే అవకాశం, ఎన్నికల గత చరిత్ర పై సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలలో కల్పిస్తున్న వసతులను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. వివిధ వర్గాల వారితో మాట్లాడడంతోపాటు పరిస్థితులను బట్టి మీ స్థాయిలోనే నిర్ణయం తీసుకుని పై అధికారులకు నివేదించాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారనే విశ్వాసాన్ని ఓటర్లలో కల్పించాల్సిన బాధ్యత ఎస్.ఓ., పి.ఎస్.ఓ. లదేనని చెప్పారు. ఈ దిశగా సమన్వయంతో పనిచేయాలని వారిని ఆదేశించారు. ఎస్.పి. మాట్లాడుతూ ఎస్.ఓ.లు, పి.ఎస్.ఓ.లు ప్రత్యక్షంగా ఎన్నికల కమిషన్ ఆధీనంలో పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. విధుల నిర్వహణలో పరిశీలించిన అంశాలను కేవలం పై స్థాయి అధికారులకు మాత్రమే నివేదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తినా మీడియాతో గానీ, స్థానిక నాయకులతోగానీ వీటిని ఎట్టి పరిస్థితులలోనూ పంచుకోరాదని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ ని మార్గనిర్దేశాలను, ఎం.సి.సి. రూల్స్ను ఏమాత్రం ఉల్లంఘించరాదని ఎస్.పి. ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. ఆర్.శ్రీలత, ఏ.ఎస్.పి.లు కె.నాగేశ్వరరావు (అడ్మిన్), ఎస్.వి. శ్రీధర్ రావు (క్రైమ్, అశోక్ బాబు (ఏ.ఆర్), మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సాయుధ దళాల పతాక దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సాయుధ దళాల పతాక దినోత్సవం కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం నిర్వహించారు. గత ఏడాది అధిక విరాళాలు జీఎం, జిల్లా ఇండస్ట్రీస్ సెంటరు, ఆర్ఐవో, ఈఈ, ఏపి టిడ్కో, భగీరథ కెమికల్స్ ఒంగోలు వారు అందజేశారు. జిల్లాలోని మూడు అసోసియేషన్లు, అత్యుత్తమ సేవలందించిన తొమ్మిది మంది మాజీ సైనికులకు, ఎన్‌సిసి సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. కలెక్టర్ తమ విరాళాన్ని ఎన్‌సిసి క్యాడెట్ల హుండీలో వేశారు. మేయర్, జడ్పీ ఛైర్‌పర్సన్, జిల్లా అధికారులు కూడా తమ విరాళములను అందజేశారు. మాజీ సైనికులు, జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నట్టు జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారిణి ఎం.రజనికుమారి తెలియజేశారు.

VASAVI MCA & MBA COLLEGE
Kandulapuram, Cumbum, Prakasam District, AP
Contact - 08406232988, 9347622006, 9866486181
Mail-vasavicbm@gmail.com website - www.vasavimba.com
Admission Notification for the year of 2023 - 24
MBA Spot and Management seats are vacant interest candidates submit their application along with all certificate zerox copies on or before 12th December 2023 office of Vasavi MCA & MBA College (VSVC) located at Cumbum, Prakasam District, and Andhra Pradesh.
VACANT POSITION - 65

| Cat-B | Spot | EWS |
|---|---|---|
| 18 | 41 | 06 |

Place – Cumbum
Date – 07th December 2023
Principal
Vasavi MCA & MBA College

# తుఫాన్ బాధితులను ఆదుకోవాలి

చీరాల, మేజర్ న్యూస్: మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య కోరారు. నియోజకవర్గంలోని పొట్టి సుబ్బాయపాలెం, కఠారిపాలెం, వాడరేవు, రామాపురం, ఊటుకూరు సుబ్బయ్యపాలెం, రామచంద్రాపురం, పుల్లరపాలెం, బచ్చులవారిపాలెం తదితర గ్రామాలలో బుధవారం ఎంఎం కొండయ్య



రైతులను, మత్స్యకారులను పరామర్శించారు. ఈ సందర్భంగా మినుము, వేరుశనగ, వరి పంట పొలాలను పరిశీలించి, మత్స్యకారులను పరామర్శించారు. అనంతరం తుఫాను కారణంగా నిరాశ్రయులైన వారికి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాతాని ఉమామహేశ్వరరావు, యం అమర్నాథ్, షేక్ యాసిన్, కుంచాల రామాంజనేయులు, నాసిక వీరభద్రయ్య, బొగ్గుల పార్థసారధి, గజవల్లి శ్రీనివాసరావు, పేరిశెట్టి బాలచంద్ర, గొర్ల రాముడు, గంజి పురుషోత్తం, ఉసురుపాటి సురేష్, కీర్తి వెంకటేశ్వర్లు, కోంద్రు రత్నబాబు, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, నరాల తిరుపతిరాయుడు, గుంటి మల్లిఖార్జునరావు, కౌతారపు జనార్ధనరావు, పాకాల పాండు, నర్రా తిరుపతయ్య తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలి

చీరాల, మేజర్ న్యూస్: మనమందరం అంబేద్కర్ ఆశయాలతో ముందుగా సాగాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి సూచించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ ఎంప్లాయిస్ యూనియన్



కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరికూటి అమృతపాణి మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల వారికి సమాన ప్రాధాన్యత కల్పిస్తూ రాజ్యాంగ నిర్మాణం చేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రత్నప్రకాష్, దేవరపల్లి కుమార్, ఎస్‌జె చిరంజీవి, శీలం వెంకటేశ్వర్లు, నక్కా పౌలస్, దేవరపల్లి డేవిడ్ లూక్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ గవర్నమెంట్ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## - కొండేపి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మెడసల

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం స్కీముల ద్వారా ఆంధ్రప్రదేశ్ కు చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిందని కొండేపి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మెడిసిల బాలకోటయ్య పేర్కొన్నారు



గురువారం మండల పరిధిలోని పైడిపాడు రెడ్డిపాలెం గ్రామంలో సచివాలయ పరిధిలో వికాసి భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో పి.రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎంతమందికి ఉపయోగపడ్డాయో వాటి వివరాలు సేకరించాలని ఎంపీడీవోను కోరారు అయితే ఉజ్వల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అయితే సంక్షేమ స్కీం ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ ఇప్పటివరకు 18 రకాల స్కీంను స్కీములో పేద ప్రజలకు అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిపాడు గ్రామ సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరి, రెడ్డిపాలెం సర్పంచ్ సోము సుశీల పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని యువతిని సఖీ కేంద్రానికి తరలింపు

## - సకాలంలో స్పందించిన సిబ్బందికి రమాదేవి ధన్యవాదాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు క్లోపేటలో మతిస్థిమితం లేకుండా సంచరిస్తున్న ఓ యువతిని మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి గుర్తించారు. సంబంధింత శాఖాధికారులకు సమాచారం అందించి ఆ యువతిని సఖి కేంద్రానికి తరలించారు. వివరాల్లోకి వెళితే ఒంగోలు క్లోపేట 1వ లైన్‌లో మతి స్థిమిత్తం లేని యువతని మహిళ కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి గుర్తించారు. వెంటనే మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారతా అధికారి కె. మాధురికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సఖి సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడకు సభ్యులు చేరుకుని ఆ యువతని గుర్తించారు.



పునరావాసం నిమిత్తం సఖి సెంటర్‌కు తరలించారు. సకాలంలో స్పందించిన సెంటర్ అడ్మిన్ కె. ఉషారావు, సిబ్బంది ప్రసన్నకు, అధికారి మాధురికి రమాదేవి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉమాదేవి అకాల మరణం బాధాకరం

## - రెడ్డి కార్పొరేషన్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, సతీమణి వై.ఉమాదేవి అకాల మరణం బాధాకరమని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి వియ్యంకుడి అన్న అనంతపురం జిల్లా ఉమ్మడి ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్న సతీమణి వై.ఉమాదేవి స్వర్గస్థులైనారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రఘాడ



సానుభూతిని తెలియజేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## –ముఖ్య అతిథులుగా కరణం బలరాం, పోతుల సునీత

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి మరియు ఎమ్మెల్సీ పోతుల సునీత చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహావిష్కరణను ఘనంగా నిర్వ హించారు. స్థానిక స్టేషన్ రోడ్డులోని అంబేద్కర్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు కరణం బలరాంతో పాటు పోతుల సునీత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం బలరాం



మరియు పోతుల సునీత మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, గవిని శ్రీనివాసరావు, బొడ్డు సుబ్బారావు, కీర్తి వెంకటరావు, కోంద్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, గుంటూరు ప్రభాకర్, తోకల అనిల్, చీమకుర్తి బాలకృష్ణ, పొత్తూరి సుబ్బయ్య, మల్లి రామకృష్ణ, కోలా శివ, రాజశేఖర్, శిఖా సురేష్, సల్లూరి అనిల్, వాసిమళ్ళ బ్రదర్సు, దుడ్డు సైమన్, మున్సిపల్ డీఈ పి యేసయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డొక్కా కొండయ్య తదితర మున్సిపల్ అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంత నిర్మాత అంబేద్కర్

చీరాల, మేజర్ న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ అధినేత అయిన రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి కార్యదర్శి తాడివలస దేవరాజు గుర్తు చేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక పేరాల మరియు అంబేద్కర్ భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాడివలస దేవరాజు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన మహోన్నతుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంబా నరేష్, సూర్యనారాయణ, గుద్దంటి శ్రీకాంత్, డేటా సూర్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్ క్లైములు వెంటనే పూర్తి చెయ్యాలి

## - ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పెండింగ్ క్లైయిము వెంటనే పూర్తి చేయాలని ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు సూచించారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో విక్లీ రివ్యూ రివిజన్ మీటింగ్ గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ప్రస్తుతం ఒంగోలు నియోజకవర్గనికి సంబందించి ఇంకా 11708 పెండింగ్ క్లైయిములు ఉన్నాయని, అందులో ఫారం 6. 3137, ఫారం 7. 4354, ఫారం 8. 4203, ఫారం 6ఏ 14 ఉన్నాయని వాటిని వెంటనే బిఎల్‌వో, సూపర్ వైజర్లు పూర్తి చెయ్యాలని కోరారు. ఓటరు లిస్ట్ జనవరి 5 తేదిన విడుదల చెయ్యటం జరుగుతుందని, నియోజకవర్గంలోని 259 పోలింగ్ స్టేషన్‌లలో అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరు ఫారం 6, ద్వారా కొత్త ఓట్లు చేర్చుకొనుటకు, ఫారం 7, డబుల్ ఓట్లు తొలిగింపుకు, ఫారం 8, ఓట్లు ఒక చోటునుండి మరొక చోటుకు మార్చుకొనుటకు, ఫారం 6బి ఆధార్ అనుసంధానం చేసుకొనుటకు అవకాశం ఈ నెల 9 వరకు కల్పిస్తున్నారు. అభ్యంతరాలు ఉన్న యెడల ఈ నెల 23 తేది లోపల తెలపాలని కోరారు. వీటి వివరాలకు సంబందించి పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాసిల్దార్ మురళి, పొలిటికల్ పార్టీలు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి,కటారి సంజయ్ టీడీపీ. స్వరూప్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ రసూల్, సిపిఎం రమేష్ సూపవైజర్లు, బిఎల్‌వోలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆడుదామా ఆంధ్ర కిట్లు పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం గ్రామాలలో సచివాలయం పరిధిలో ఆడుదామా ఆంధ్ర కిట్లు పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ చేతుల



మీదుగా ఆయా గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులకు ఆడుదామా ఆంధ్ర కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ బెల్లం నిర్మాణ సత్యనారాయణ మాట్లాడుతూ పండగ సందర్భంగా యువకులు ఉత్సవం క్రీడల్లో పోటీల్లో నైపుణ్యాన్ని క్రీడల్లో సత్తా చూపించేందుకు ప్రభుత్వం ఆడుదామా ఆంధ్ర సచివాలయ పరిధిలో టీములుగా ఏర్పాటు చేసి అక్కడే ఈ ఆటలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు. సంక్రాతి పండుగ సందర్భంగా ఇప్పటినుంచి సచివాలయ పరిధిలో ఈ ఆటలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ బెల్లం సత్యనారాయణ తెలిపారు. అయితే షటిల్ బ్యాడ్మింటన్ వాలీబాల్ మొదలగు కిట్లను పంపిణీ ఆయా గ్రామా సచివాలయం పంచాయతీ కార్యదర్శులకు చేపట్టారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

చీరాల, మేజర్ న్యూస్: బిడుగు–బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాజిమంత్రి డాక్టర్ పాలేటి రామారావు గుర్తు చేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ రాజ్యాంగంలో సమాజంలో అట్టడుగు వర్గాల వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ నిర్మాణం చేపట్టడం వలనే దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించబడ్డాయని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి బాబురావు, డేటా జోసఫ్, శవనం నాగేశ్వరరెడ్డి, అంజిరెడ్డి, డేటా రవి తదితరులు పాల్గొన్నారు.

